


www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 28 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 282 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## నేడు రాష్ట్రానికి అమిత్‌షా

కొంగరకలాన్‌లో బీజేపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం



2లో..

### రాష్ట్ర బీజేపీలో

# శల్య సారథ్యం

- -తెలంగాణలోని ఇద్దరు-ముగ్గురు నేతలపై పార్టీ అధిష్ఠానానికి
- -లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఓడించి మోదీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర
- -అభ్యర్థులపై తప్పుడు ప్రచారం చేయడం
- -ఇతర పార్టీలతో చేతులు కలుపుతున్న వైనం
- -ఫిర్యాదులపై స్పందించిన బీజేపీ అధిష్ఠానం
- -శల్య సారథ్యాలపై ఢిల్లీ పెద్దల సీరియస్
- -జహీరాబాద్ లేదా మెదక్ నుంచి లక్ష్మణ్ పోటీ?

● 2లో



# నేటి నుంచే గ్యారెంటీల మేళా

- ప్రజాపాలన'లో జనవరి 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఇప్పటికే లబ్ధిపొందితే దరఖాస్తు అక్కర్లేదు
- రేషన్‌కార్డు ఉంటేనే గ్యారెంటీలకు అర్హత
- కార్డు లేకపోతే కొత్తగా దరఖాస్తుకు చాన్స్
- ఇప్పటికే గ్రామాలకు చేరిన అప్లికేషన్లు
- కార్యక్రమానికి 3,714 బృందాల ఏర్పాటు
- వంద దరఖాస్తులకో కౌంటర్: సీఎస్










**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వం అమలు చేయనున్న ఐదు గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తుల ప్రక్రియ గురువారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభంకానున్నది. గురువారం (28వ తేదీ) నుంచి జనవరి 6వ తేదీ వరకు (31, 1వ తేదీ మినహా) దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ కొనసాగనున్నది. ఇందుకు సంబంధించి అధికారులు ఆయా గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లతోపాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగి ఉన్నవారు మాత్రమే గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు చెప్తున్నారు. అదే విధంగా రైతుబంధు, ఆసరా పథకంలో ఇప్పటికే లబ్ధిపొందుతున్న రైతులు, వృద్ధులు తదితరులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఎవరైతే లబ్ధిపొందడం లేదో వాళ్లు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

➤ మిగతా 2లో..

### ఫిబ్రవరి 28 నుంచి

# ఇంటర్ పరీక్షలు

- ఒకట్రెండు రోజుల్లో విడుదల కానున్న షెడ్యూల్
- పదోతరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరిగే చాన్స్

● 2లో



### ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ

# అందించాలి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

**ఆసిఫాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను అర్హు లైన ప్రతిఒక్కరికీ అందించా లని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిపారుదల, స్త్రీశిశు సంక్షే మశాఖ మంత్రి సీతక్క అన్నారు. బుధవారం ఆది లాబాద్ కలెక్టరేట్‌లో నిర్వ హించిన ప్రజాపాలన కార్య క్రమానికి ఆమె హాజరై ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అదనపుకలెక్టర్‌లు, పోలీసుశాఖ ఉన్నతాధి కారులు, జడ్పీ చైర్మన్‌లు, నియోజకవర్గాల శాసనసభ్యులు, అధికారులతో రాష్ట్రప్రభుత్వం ఆరుగ్యారెంటీల

➤ మిగతా 2లో..



### 2023 ఇయర్ ఎండింగ్ రాచకొండ

# క్రైమ్ రిపోర్ట్ ఇదే...

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
రాచకొండ కమిషనరేట్ పరిధిలో నేరాల సంఖ్య పెరిగాయని పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. 2023 సంవత్సరానికి సంబంధించి క్రైమ్ రిపోర్టును రాచకొండ సీపీ బుధవారం మీడియాకు వివరించారు. గత ఏడాదితో పోలిస్తే 6.8% నేరాల సంఖ్య పెరిగిందన్నారు. గతేడాది 27664 కేసులు నమోదు అవగా.. ఈ ఏడాది 29166 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. అలాగే సైబర్ క్రైమ్ కేసులు 25 శాతం పెరిగాయన్నారు. చైన్ స్నాచింగ్, అత్యాచారం, సాధారణ దొంగతనాలు కేసులు తగ్గాయన్నారు. చిన్నారులపై లైంగిక దాడుల కేసులు, హత్యలు, కిడ్నాప్‌లు పెరిగాయన్నారు. అలాగే డ్రగ్స్ కేసులో 12 మందిపై పీడీ యాక్ట్ నమోదు అయ్యిందన్నారు. డ్రగ్స్ 282 కేసుల్లో 698 మంది అరెస్టు

➤ మిగతా 2లో..



# నల్ల నేలపై ఎర్ర జెండా

- -సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ ఘన విజయం..
- -3 వేల పైచిలుకు మెజారిటీ
- -హోరాహోరీ పోరులో గుర్తింపు సంఘంగా ఆవిర్భావం
- -సీపీఐ అనుబంధ సంఘానికి నాలుగోసారి ఆ హోదా
- -11 డివిజన్లలో ఐదింటిని గెలుచుకున్న ఏఐటీయూసీ
- -డివిజన్లలో ఐఎన్‌టీయూసీదే పైచేయి.. ఆరింటిలో గెలుపు
- -ఉమ్మడి ఖమ్మంలో స్వీప్.. ప్రాతినిధ్య సంఘం హోదా
- -ప్రభావం చూపని బీఆర్ఎస్ అనుబంధ టీబీజీకేఎస్






**భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
సింగరేణి బొగ్గుగనులపై ఎర్ర జెండా రెపరెపలాడింది. గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికలోకం సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీకి పట్టం కట్టింది. దశాబ్దాల పోరాటాల చరిత్ర కలిగిన 'సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్'ను (ఏఐటీయూసీకి అనుబంధం) కార్మికులు తమ ప్రతినిధిగా ఎన్నుకున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మందమర్రి, బెల్లంపల్లి, శ్రీరాంపూర్ డివిజన్లలో, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోల్‌బెల్ట్ ప్రాంతం రామగుండం-1, రామగుండం-2 డివిజన్లలో ఏఐటీయూసీ విజయం సాధించింది. తద్వారా సింగరేణి కాలరీసలో ఏడో పర్యాయం జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ ఘనవిజయం సాధించింది. కాగా, ఏఐటీయూసీకి గట్టి పోటీనిచ్చిన కాంగ్రెస్ అనుబంధ కార్మికసంఘం

➤ మిగతా 2లో..

### 24 గంటల్లో 529

# కొత్త కేసులు..

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. తాజాగా 500కు పైనే కొత్త కేసులు బయటపడ్డాయి. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 24 గంటల వ్యవధిలో 529 కొవిడ్ కేసులు వెలుగు చూశాయి. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 4,093గా ఉంది.ఇక నిన్న ఒక్కరోజే మూడు మరణాలు నమోదయ్యాయి. మహమ్మారి కారణంగా కర్ణాటకలో ఇద్దరు, గుజరాత్‌లో ఒకరు

➤ మిగతా 2లో..



# రాష్ట్ర బీజేపీలో
# శల్య సారథ్యం

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను ఓడించడం ద్వారా ప్రధాని నరేంద్రమోదీ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు సొంతపార్టీలోని ఇద్దరు ముగ్గురు సీనియర్ నేతలు కుట్ర పన్నారని.. కొంతమంది ముఖ్యనేతలు బీజేపీ అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లారు. సదరు సీనియర్ నేతలు పైకి పార్టీకోసం పనిచేస్తున్నట్లుగా కనిపిస్తూ.. అంతర్గతంగా ఇతర పార్టీల ముఖ్యనేతలతో చేతులు కలుపుతున్నారని, పార్టీలో సభ్యత్వమే లేనివారు సైతం ఆ నాయకుల అండతో తామే బీజేపీ అభ్యర్థులమంటూ ప్రచారం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏ నియోజకవర్గం నుంచి ఎవరు పోటీ చేయబోతున్నారనే విషయమై తప్పుడు ప్రచారం చేస్తూ పార్టీ కేడర్‌లో తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నారని.. ఇది పార్టీ విజయావకాశాలను దెబ్బతీయడమే అవుతుందని ఆవేదన వెలిబుచ్చారు. ఈ తప్పుడు ప్రచారాలకు కళ్లెం వేయకుంటే పార్టీ అభ్యర్థులకు ఇబ్బందికర పరిస్థితి తప్పదని అధిష్ఠానం వద్ద స్పష్టం చేశారు.

దీంతో ఈ అంశాన్ని పార్టీ అధినాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. అభ్యర్థుల ఖరారుపై తప్పుడు ప్రచారం చేసినవారి పేర్లను.. అలా ప్రచారం చేయించుకున్నవారి పేర్లను అసలు పరిగణనలోకి తీసుకోబోమని పార్టీ ముఖ్య నేతలకు హామీ ఇచ్చింది. పార్టీ సభ్యత్వమే లేనివాళ్లు తాము బీజేపీ నుంచి పోటీచేస్తున్నామంటూ ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని.. దేశంలో ఎక్కడా ఇలాంటి విచిత్ర పరిస్థితి లేదని బీజేపీ అగ్రనేత ఒకరు రాష్ట్రపార్టీ ముఖ్యుల వద్ద విస్మయం వ్యక్తంచేసినట్లు సమాచారం. "మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఇలాంటి గందరగోళమే సృష్టించారు. ఇప్పుడు మరోసారి అలాంటి ప్రయత్నం చేస్తుంటే మేం చూస్తూ ఊరుకోవాలా? మీరే అభ్యర్థులను నిర్ణయిస్తే ఇక మేమెందుకు?" అని.. ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ నేతలను పార్టీ జాతీయ అగ్రనేత ఒకరు నిలదీసినట్లు సమాచారం. మరోవైపు, బీజేపీలో టిక్కెట్టు రాకపోతే కాంగ్రెసలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్న కొందరు నేతలు కూడా పార్టీని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నట్టు పార్టీ ముఖ్యనేత అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లారు.

జహీరాబాద్ లేదా మెదక్ నుంచి లక్ష్మణ్ పోటీ?

బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేయనున్నట్లు పార్టీవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో లోక్‌సభ సభ్యులను బరిలోకి దింపిన పార్టీ.. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులందరినీ బరిలోకి దింపాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా లక్ష్మణ్‌ను జహీరాబాద్ లేదా మెదక్ నుంచి అభ్యర్థిగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీవర్గాలు తెలిపాయి. ఒకవేళ లక్ష్మణ్ పోటీ చేయకపోతే జహీరాబాద్ నుంచి అధికార ప్రతినిధి రచనారెడ్డి, శాస్త్రవేత్త ఎల్లారెడ్డితో పాటు మేడపాటి ప్రకాశ్‌రెడ్డి, సుభాషరెడ్డి, ఆలె భాస్కర్‌లలో ఒకరికి టిక్కెట్టు దక్కే అవకాశం ఉందని పార్టీ నేతలు చెబుతున్నారు. అవసరమైతే, ఎమ్మెల్యే రాజాసింగ్‌ను బరిలోకి దింపినా ఆశ్చర్యపోనక్కర్లేదని వారు వివరించారు. కాగా.. ముగ్గురు సిటింగ్ ఎంపీలకు ఇప్పటికే లోక్‌సభ టిక్కెట్లు ఖరారైనట్లు సమాచారం. కేంద్రమంత్రి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి–సికింద్రాబాద్ నుంచి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కరీంనగర్ నుంచి.. ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ నుంచి మరోసారి పోటీ చేయడం దాదాపు ఖాయమని బీజేపీ ముఖ్యనేత ఒకరు వెల్లడించారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావుకు టికెట్ అంశం ఇంకా పెండింగ్‌లో ఉందని ఆయన తెలిపారు.

# నల్ల నేలపై ఎర్ర జెండా

ఐఎన్‌టీయూసీ.. కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, రామగుండం–3, భూపాలపల్లి డివిజన్లలో విజయం సాధించింది. ఖమ్మం జిల్లాలోని మొత్తం నాలుగు డివిజన్లలోనూ ఆ సంఘం క్లీన్‌స్వీప చేయటం విశేషం.అయితే, ప్రధాన ఏరియాలతో పాటు మెజారిటీ ఓట్లు సాధించిన ఏఐటీయూసీని విజయం వరించింది. ఆ సంఘం మూడు వేల ఓట్ల పైచిలుకు మెజార్టీని సాధించింది. ఒక్క శ్రీరాంపూర్ డివిజన్‌లోనే 2166 ఓట్ల మెజార్టీని ఏఐటీయూసీ సాధించడం విశేషం. మందమర్రి ఏరియాలో 261 ఓట్లతో ఏఐటీయూసీ విజయం సాధించింది. సింగరేణి చరిత్రలో గుర్తింపు సంఘంగా ఎన్నికవటం ఏఐటీయూసీకి ఇది నాలుగోసారి. ఎన్నికల్లో మొత్తం 13 సంఘాలు పోటీ పడగా ఏఐటీయూసీని గుర్తింపు కార్మిక సంఘంగా, ఐఎన్‌టీయూసీనిప్రాతినిధ్య సంఘంగా కార్మికులు ఆమోదించారు. హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ తదితర కార్మిక సంఘాలు ఏ ఒక్క డివిజన్‌లో కూడా కనీసం ప్రాతినిధ్యాన్ని కూడా దక్కించుకోలేకపోయాయి. ఏఐటీయూసీకి ఐఎన్‌టీయూసీ సింగరేణి వ్యాప్తంగా గట్టి పోటీని ఇచ్చింది. ఏఐటీయూసీకి బీఆర్ఎస్ అనుబంధ విభాగమైన 'తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం' బేషరతు మద్దతు తెలుపకపోతే పరిస్థితులు మరోలా ఉండేవనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఓటర్లు కాంగ్రెసకు పట్టం కట్టారు. కోల్‌బెల్ట్‌లోని పది అసెంబ్లీ స్థానాల్లో ఆ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, సీపీఐ కలిసి పోటీ చేసిన విషయం తెలిసిందే.

ప్రశాంతంగా పోలింగ్
బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. 94.15 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 39,773 మంది కార్మికులు ఉండగా, 37,458 మంది కార్మికులు తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు. గత ఎన్నికల కంటే స్వల్పంగా పోలింగ్ శాతం తగ్గింది. 2017 అక్టోబరు 5వ తేదీన జరిగిన ఎన్నికల్లో మొత్తం 52,534 మంది కార్మికులకుగాను 49,873 మంది కార్మికులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఆ ఎన్నికల్లో 94.93 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి స్వల్పంగా 0.78 శాతం ఓటింగ్ తగ్గింది. కాగా, ఈ ఎన్నికల్లో మహిళా కార్మికులు కూడా భారీగా తరలివచ్చి ఓట్లు వేశారు. 16 వేలకు పైగా ఉన్న యువ కార్మికులు కూడా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. మొత్తం 13 కార్మిక సంఘాలు బరిలో ఉన్నప్పటికీ ప్రధానంగా ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ మధ్యే పోటీ జరిగింది. అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు, వాగ్వాదాలు మినహా సింగరేణి వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 11 డివిజన్లలో కార్మికులు ఉదయం నుంచే ఓటింగ్ కోసం బారులు తీరి ఓటింగ్‌లో పాల్గొన్నారు. అత్యధికంగా ఇల్లందు ఏరియాలో 98.37 శాతం ఓటింగ్ నమోదు కాగా, అత్యల్పంగా రామగుండం–3లో 93 శాతం నమోదయింది.

గులాబీ జెండా కనుమరుగు

సింగరేణి గనుల్లో ఈసారి బీఆర్ఎస్ గులాబీ జెండా కనుమరుగైంది. 2012, 2017లో సింగరేణి గుర్తింపు సంఘంగా కొనసాగిన ఆ పార్టీ అనుబంధ విభాగం టీబీజీకేఎస్ ప్రస్తుత ఎన్నికల్లో అనూహ్యంగా వెనక్కి తగ్గింది. ఎన్నికల్లో పోటీకి నామినేషన్ వేసినప్పటికీ.. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత క్యాడర్‌లో నైరాశ్యం నెలకొంది. దీంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో పోటీకి టీబీజీకేఎస్ ఆసక్తి చూపలేదు. అధిష్ఠానంపై నేతలు ఒత్తిడి తెచ్చినా పోటికి ససేమిరా అనటంతో సంఘానికి కీలక నేతలు గుడ్‌బై చెప్పారు. చాలా ఏరియాల్లో కీలక నేతలు ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీల్లో చేరారు. కొన్ని ఏరియాల్లో టీజీబీకేఎస్ నేతలు ఏఐటీయూసీకి మద్దతు ఇవ్వాలని తీర్మానం చేశారు. దీంతో గుర్తింపు సంఘం ఎన్నికల్లో గనుల వద్ద ఎక్కడా కూడా గులాబీ జెండా కనిపించలేదు. ఆ సంఘం ఎన్నికల చిహ్నమైన బాణం గుర్తుపై ఓటు వేయాలని కోరేవారు కూడా కనిపించలేదు. గనులపై ఎర్రజెండాలు, మూడు రంగుల జెండాల సందడే కనిపించింది. ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నేతల మధ్య స్వల్ప ఘర్షణలు, వాగ్వాదాలు చోటుచేసుకున్నాయి. పోలింగ్ కేంద్రాలను ప్రధాన కార్మిక సంఘాల నాయకులతోపాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా పర్యవేక్షించారు. కొత్తగూడెం ఏరియాలో కొత్తగూడెం, అశ్వారావుపేట ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు (సీపీఐ), జారె ఆదినారాయణ (కాంగ్రెస్) తమ పార్టీ అనుబంధ సంఘాలకు ఓట్లు వేయాలని పోలింగ్ కేంద్రాల సమీపంలో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద కార్మికులను అభ్యర్థించారు. ఇల్లెందులో ఎమ్మెల్యే కోరం కనకయ్య, మణుగూరులో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. ఐఎన్‌టీయసీకి ఓటేయాలని కార్మికులను కోరారు. డిప్యూటీ లేబర్ కమిషనర్ దేవరకొండ శ్రీనివాసులు పోలింగ్ సరళిని పర్యవేక్షించారు.

ఖమ్మంలో ఐఎన్‌టీయూసీ స్వీప్
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సింగరేణి నాలుగు డివిజన్లలో ఐఎన్‌టీయూసీ హవా చాటింది. నాలుగు డివిజన్లలో మొత్తం 6,581 ఓట్లుండగా 6,335 పోలయ్యాయి. కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలో మొత్తం 1,146 ఓట్లు పోలవ్వగా ఐఎన్‌టీయూసీకి 471ఓట్లు, ఏఐటీయూసీకి 251ఓట్లు, బీఎంఎసకు 261ఓట్లు, సీఐటీయూకి 40, టీబీజీకేఎసకు 32ఓట్లు పోలయ్యాయి. ఇందులో 220ఓట్ల మెజారిటీతో ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది. కొత్తగూడెం ఏరియాలో మొత్తం 2207 ఓట్లు పోలవగా ఐఎన్‌టీయూసీకి 1128, ఏఐటీయూసీకి 896 ఓట్లు రాగా 232 ఓట్ల మెజార్టీతో ఐఎన్‌టీయూసీ గెలిచింది. ఇల్లెందులో 604 ఓట్లు పోలవగా ఐఎన్‌టీయూసీకి 311 ఓట్లు, ఏఐటీయూసీకి 264, బీఎంఎసకు 9, సీఐటీయూకి 7, ఇఫ్టూకు 7, టీబీజీకేఎసకు 1, ఇతరులకు 4 ఓట్లు వచ్చాయి. 46 ఓట్ల మెజార్టీతో ఐఎన్‌టీయూసీ విజయం సాధించింది. మణుగూరు ఏరియాలో మొత్తం 2,378 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకోగా ఐఎన్‌టీయూసీకి 778, ఏఐటీయూసీకి 776 ఓట్లు వచ్చాయి. అయితే ఇక్కడ అనూహ్యంగా టీబీజీకేఎసకు 728 ఓట్లు పోలయ్యాయి. ఇఫ్టూకు 3 ఓట్లు వచ్చాయి.

## 2023 ఇయర్ ఎండింగ్ రాచకొండ
# క్రైమ్ రిపోర్ట్ ఇదే...

అయినట్లు రాచకొండ సీపీ సుధీర్ బాబు వెల్లడించారు.మహిళాపై నేరాలు 6.65 శాతం తగ్గాయన్నారు. మానవ అక్రమ రవాణా 58 కేసులో 163 మంది అరెస్ట్ అవగా.. ఆరుగురుపై పీడీ యాక్ట్ పెట్టినట్లు చెప్పారు. గేమింగ్ యాక్ట్‌పై 188 కేసులు నమోదు చేయగా వాటిలో 972 మందిని అరెస్ట్ చేశామన్నార్ను. ఏడాది నేరాల్లో 5241 కేసుల్లో శిక్షలు ఖరారు అయ్యాయని చెప్పారు. కన్విక్షన్ రేట్ 62 శాతం పెరిగిందన్నారు. 20 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడిందన్నారు. సైబర్ నేరాల్లో 42 మంది అంతరాష్ట్ర, విదేశీ నిందితులను అరెస్ట్ చేశామని తెలిపారు. సైబర్ నేరాల్లో నిందితుల బ్యాంక్ ఖాతాలోని 89.92 లక్షలకు నగదును ఫ్రీజ్ చేసి బాధితులకు అప్పగించామన్నారు. ఆపరేషన్ స్మైల్ ద్వారా 64 మంది చిన్నారులను కాపాడామని.. ఆపరేషన్ ముస్కాన్ ద్వారా 136 మంది చిన్నారులను కాపాడినట్లు వెల్లడించారు. 21 బాల్య వివాహాలు నిలిపివేశామన్నారు. మెట్రో రైల్‌లలో 730 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామన్నారు. కమిషనరేట్ పరిధిలో 16594 కేసులు నమోదు చేశామని.. 2900 మంది డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అయ్యాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు పెరిగాయన్నారు. ఈ ఏడాది 3321 ప్రమాదాలు జరగ్గా 633 మంది మృతి చెందారన్నారు. అలాగే 3205 మందికి గాయాలు అయ్యాయన్నారు. గత యేడాదితో పోలిస్తే 16 శాతం రోడ్డు ప్రమాద మరణాలు పెరిగాయన్నారు. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ద్వారా ఈ ఏడాది 56 కేసుల్లో 153 మంది నిందితులను అరెస్ట్ చేశామన్నారు. 71 మంది బాధితులకు విముక్తి కలిగించామని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన 8758 ఫిర్యాదులో 4643 పరిష్కరించామని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నార

## ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ
# అందించాలి

సమీక్షాసమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేప ట్టిన ప్రజాపాలన కార్యక్రమ విజయవంతానికి గ్రామస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు అధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి వలసలను నియంత్రించడం, ప్రభుత్వ పర్యవే క్షణ కొరకు ప్రత్యేకాధి కారిని నియమించామన్నారు. అదనపుకలెక్టర్ దీపక్ తివారి మట్లాడుతూ ఉమ్మడి జిల్లా పరిధిలోని కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు 1మున్సిపాలిటీ ఉన్నాయని ఈనెల28నుంచి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణకు 1335కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. దరఖాస్తు ఫారాల పంపిణీ, దరఖాస్తు చేసే విధానంపై విస్తృతప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. సమా వేశంలో జిల్లా అదనపుకలెక్టర్ దాసరి వేణు, ఎమ్మెల్యే కోవ లక్ష్మి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కకు స్వాగతం
నస్పూర్, డిసెంబరు 27: రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా విభా గం, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి దనసరి అన సూయ సీతక్క మంగళవారం రాత్రి సీసీసీ సింగ రేణి అతిథి గృహం వద్ద కలెక్టర్ బదావత్ సంతోష్, డీసీపీ సుధీర్ రాంనాధ్ కేకన్‌లు స్వాగతం పలికారు. అర్ధరాత్రి సమయంలో నస్పూర్ గెస్ట్‌హౌజ్‌కు రోడ్డు మార్గం ద్వారా మంత్రి చేరుకున్నారు. కలెక్టర్, డీసీపీ లతోపాటు ఆర్డీవో రాములు, తహసీల్దార్ వనజా, సీపీ సంజీవ్. ఎస్ఐ రవికుమార్‌లు మంత్రి సీత క్కకు స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, డీసీ పీలతో మంత్రి జిల్లా విషయాలను అడిగి తెలుసు కున్నారు. బు?ధవారం ఉదయం పలువురు యూని యన్ల నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రాలు అందించారు. ఇక్కడ నుంచి ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసిన ఉమ్మడి జిల్లాల సమావేశానికి వెళ్ళారు.

మంత్రిని సన్మానించిన ఎమ్మెల్యే

మందమర్రిటౌన్: మంత్రి సీతక్కను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మ డి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జిగా నియమితులైన సీతక్క ఎమ్మెల్యే నివాసంలో స్వాగ తం పలికి సన్మానించారు. జిల్లాకు సంబంధించిన సమస్యలను విన్నవించానని ఎమ్మెల్యే తెలిపారు. గుడ్ల రమేష్, సదానందంయాదవ్ పాల్గొన్నారు.
కాంట్రాక్టు కార్మికులను పర్మనెంటు చేయాలి

ఏసీసీ: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మ నెంటు చేయాలని సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు హరికృష్ణ మంత్రి దనసరి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద నివాసానికి వచ్చిన మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందజేశారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులను పర్మనెం టు చేసే వరకు నెలకు రూ.26 వేల వేతనం ఇవ్వా లని, విధి నిర్వ హణలో మరణించిన వారికి రూ.5 లక్షల బీమా కల్పించాలని, హెచ్ఆర్ పాలసీ, ఇంక్రిమెంటు, ఈపీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని కోరారు.



## ఫిబ్రవరి 28 నుంచి
# ఇంటర్ పరీక్షలు

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారైంది. 2024 ఫిబ్రవరి 28 నుంచి మార్చి 18 వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ప్రీ ఫైనల్ ఎగ్జామ్ జనవరిలో, ఫిబ్రవరి 1న ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇంటర్మీడియట్ బోర్డు రూపొందించిన ఈ ప్రతిపాదనలకు బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

పరీక్షల షెడ్యూల్‌ను ఒకట్రెండు రోజుల్లో ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేయనున్నది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఒకరోజు ఫస్టియర్ వారికి, మరోరోజు సెకండియర్ వారికి పరీక్షలను నిర్వహిస్తారు. ఈ ఏడాది తొలిసారి ఫస్టియర్ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాక్టికల్స్ నిర్వహించనున్నారు. ఇంగ్లిష్ పేపర్‌ను 80 మార్కులకే కుదించారు. వార్షిక పరీక్షలు, ప్రాక్టికల్స్, ఇంటర్నల్స్‌తో కూడిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేయనున్నారు.

మార్చి 18 నుంచి ఎస్సెస్సీ పరీక్షలు!
పదో తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్‌పైనా అధికారులు కసరత్తు చేస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం.. మార్చి 18 నుంచి నిర్వహించే అవకాశాలున్నాయి. మొత్తం ఏడు రోజులపాటు పరీక్షలను నిర్వహించనుండగా, మార్చి నాలుగు వారంలో పరీక్షలు ముగియనున్నాయి.

# నేడు రాష్ట్రానికి అమిత్‌షా

**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా ఔటర్ రింగ్‌రోడ్ సమీపంలో కొంగరకలాన్‌లో గురువారం నిర్వహించే బీజేపీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పాల్గొననున్నారు. ఢిల్లీ నుంచి ఉదయం శంషాబాద్ విమానాశ్రయం చేరుకోనున్న ఆయన.. అక్కడి నుంచి నోవాటెల్ హోటల్‌కు వెళ్తారు. అనంతరం చార్మినార్ వద్దనున్న భాగ్యలక్ష్మి ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఆ తర్వాత నేరుగా కొంగరకలాన్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో జరగనున్న పార్టీ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో పాల్గొంటారు. ఈ భేటీకి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షత వహించనున్నారు. పార్టీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, ఎంపీ కె.లక్ష్మణ్, పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, ఎంపీలు బండి సంజయ్, ప్రకాశ్ జవదేకర్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు తరుణ్‌చుగ్, సునీల్ బన్సల్, పార్టీ రాష్ట్ర వ్యవహారాల సహ ఇన్‌చార్జి అరవింద్ మీనన్ తదితరుల ఇందులో పాల్గొననున్నారు. పార్టీ మండల అధ్యక్షులు.. ఆపై స్థాయి నేతలు ఈ భేటీలో పాల్గొంటారు. కాగా.. విస్తృత సమావేశం అనంతరం ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన 8 మంది బీజేపీ ఎమ్మెల్యేలతో అమిత్‌షా ప్రత్యేకంగా భేటీ అవుతారని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి వెల్లడించారు.

అవినీతి అధికారులను విడిచిపెట్టొద్దు: సంజయ్

బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన అధికారులను విడిచిపెట్టొద్దని.. వారిపై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. నిజాయతీతో పనిచేసే అధికారులను స్వేచ్ఛగా పని చేసుకోనివ్వాలని కాంగ్రెస్ సర్కారుకు సూచించారు. గత ప్రభుత్వం మాదిరిగా నిర్బంధాలు విధిస్తే కాంగ్రెస్ సర్కారుకూ ఇబ్బందులు తప్పవన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేంద్రం చేపట్టిన కార్యక్రమాలను నిర్వహించుకోలేని పరిస్థితి ఉండేదని విమర్శించారు. ప్రభుత్వం మారాక ఉద్యోగులకు స్వేచ్ఛ దొరికిందని, కేంద్ర కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్నారని చెప్పారు.

## 24 గంటల్లో 529
# కొత్త కేసులు..

ప్రాణాలు కోల్పోయారు. తాజా మరణాలతో కలిపి ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 5,33,340కి ఎగబాకింది. ఇప్పటి వరకూ కొవిడ్ నుంచి 4.4 కోట్ల మంది (4,44,72,756) కోలుకున్నారు.
ఇక మొత్తం కేసుల్లో యాక్టివ్ కేసుల సంఖ్య 0.01 శాతం మాత్రమేనని కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. అదేవిధంగా రికవరీ రేటు 98.81 శాతం, మరణాలు 1.18 శాతంగా ఉన్నాయని తెలిపింది. ఇప్పటి వరకూ 220.67 కోట్ల (220,67,79,081) కరోనా వ్యాక్సిన్ డోసులు పంపిణీ చేసినట్లు వెల్లడించింది.

109కి పెరిగిన జేఎన్.1 వేరియంట్ కేసులు..
మరోవైపు దేశంలో కరోనా సబ్ వేరియంట్ జేఎన్.1 చాపకింద నీరులా పాకుతోంది. 24 గంటల్లో 40 జేఎన్.1 వేరియంట్ కేసులు బయటపడ్డాయి. దీంతో డిసెంబర్ 26వ తేదీ వరకుఈ కొత్త వేరియంట్ కేసులు దేశవ్యాప్తంగా మొత్తం 109కి పెరిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అందులో అత్యధికంగా గుజరాత్‌లో 36 కేసులు బయటపడ్డాయి. కర్ణాటకలో 34, గోవాలో 14, మహారాష్ట్రలో 9, కేరళలో 6, రాజస్థాన్‌లో 4, తమిళనాడులో 4, తెలంగాణలో 2 జేఎన్.1 కేసులు బయటపడినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

# నేటి నుంచే గ్యారెంటీల మేళా

గ్యారెంటీల దరఖాస్తు ఫారాన్ని బుధవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. అనంతరం దరఖాస్తు ఫారాలను జిల్లాలకు చేరవేశారు. చాలా వరకు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ నేతలు దరఖాస్తు ఫారాలను జిరాక్స్ తీయించి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. మరికొన్ని చోట్ల అధికారులు పంచుతు న్నారు. వాట్సాప్‌లో దరఖాస్తు ఫారం సర్క్యులే ట్ కావడంతో ఎవరికి వారు జిరాక్స్ తీసుకుంటున్నారు. దరఖాస్తు ఎలా చేయాలి? ఎవరెవరు చేయాలనేదానిపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. దరఖాస్తు ఫారాలు నింపేందుకు అంగన్‌వాడీలు, ఇతర ఉద్యోగుల సహకారాన్ని కూడా తీసుకుంటున్నారు. ఏ గ్రామంలో ఎప్పుడు దరఖాస్తు తీసుకుంటారనే సమాచారా న్ని ఇప్పటికే ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులకు అధికారులు సమాచారం ఇచ్చారు.
ప్రతి 100 దరఖాస్తులకు ఒక కౌంటర్: సీఎస్ రాష్ట్రంలోని 12,769 గ్రామ పంచాయతీలు, 3,626 మున్సిపల్ వార్డులతో కలిపి మొత్తం 16,395 ప్రదేశాల్లో ప్రజాపాలన సదస్సులు నిర్వహించడానికి రాష్ట్రవ్యాప్తంగా 3,714 అధికార బృందాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. సీఎం విడుదల చేసిన ప్రజాపాలన దరఖాస్తు ఫారాలు అన్ని గ్రామాల్లో విస్తృతంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు. బుధవారం రాత్రి ఆమె కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజా పా లన కార్యక్రమ పర్యవేక్షణకు అన్ని ఉమ్మడి జిల్లాలకు సీనియర్ అధికారులను నియమించామని తెలిపారు. గ్రామసభలు ఉదయం 8 గంటలకే ప్రారంభించాలని సూచించారు. మహిళలకు పురుషులకు వేరు వేరు క్యూలైన్లు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 దరఖాస్తు దారులకు ఒక కౌంటర్ చొప్పున పెట్టాలని ఆదేశించారు.

## బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై లుక్ అవుట్ నోటీస్ జారీ




**హైదరాబాద్, డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):**
బోధన్ మాజీ ఎమ్మెల్యే కుమారుడిపై పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు. సోహెల్ పంజాగుట్టలో రాష్ డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారణమయ్యాడు. అయితే ప్రమాదం నుంచి తప్పించుకునేందుకు డ్రైవర్‌ను లొంగిపొమ్మని చెప్పాడు. తనకు బదులు డ్రైవర్ అబ్దుల్‌ను పోలీస్ స్టేషన్‌కు పంపించాడు. ప్రమాదం చేసి నేరుగా ముంబైకి వెళ్లిపోయిన సోహెల్.. అక్కడి నుంచి దుబాయ్‌కి పారిపోయాడు. ఈ క్రమంలో సోహెల్ కోసం పంజాగుట్ట పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. దుబాయ్‌లో ఉన్న సోహెల్‌ను రప్పించేందుకు పంజాగుట్ట పోలీసులు ప్రయత్నాలు ప్రారంభించారు.

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-జడ్పీహెచ్ఎస్ లో కిచెన్ గార్డెన్ పరిశీలన
-ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధన చేపట్టాలి
-ప్రతి 3వ శనివారం నిర్వహించే పేరెంట్స్, టీచర్ మీటింగ్ లో బోధనపై డెమో నిర్వహణ
-ఉన్నతి కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన జరిగేలా ప్రత్యేక చర్యలు
-సమీకృత జిల్లా కలెక్టరేట్ పని తీరు విద్యార్థులకు తెలిసేలా టూర్ ఏర్పాటు
-ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ -27 అక్షరం న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి విద్య అందించడంతో పాటు వారి మానసిక, శారీరక ఎదుగుదల జరిగేలా చూడాలని, విద్యార్థుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎలిగేడు మండలంలోని సుల్తాన్ పూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి కిచెన్ గార్డెన్ పరిశీలించి పాఠశాల పనితీరుపై ఉపాధ్యాయులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటిస్తూ మనకు అందుబాటులో ఉన్న అంతర్జాలం వినియోగించి సమాజంలో వస్తున్న మార్పులు, మార్కెట్ లో వస్తున్న కొత్త టెక్నాలజీ, నూతన ఉపాధి రంగాలు మొదలగు అంశాలను విద్యార్థులు తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, ఉన్నతి కార్యక్రమం, లక్ష్యం కార్యక్రమం అమలు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల సమగ్రాభివృద్ధికి మనం బాధ్యత తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు ప్రణాళికా బద్ధంగా బోధన చేపట్టాలని, ప్రతి ఉపాధ్యాయుడు బోధించాల్సిన పాఠ్యాంశాలపై వార్షిక, నెలవారి ప్రణాళిక తయారు చేసుకుని టి.ఎల్.ఎం ప్రకారం కట్టుదిట్టంగా బోధన చేయాలని అన్నారు. విద్యార్థులకు వినూత్న రీతిలో బోధన చేస్తూ వారికి పాఠ్యాంశంలోని సారాంశం అర్థమయ్యే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నెలలో మూడో శనివారం నిర్వహించే పేరెంట్, టీచర్స్ సమావేశంలో పాఠశాలలో జరిగే విద్యాబోధనపై డెమోనిర్వహించాలని, ఇంటి వద్ద పిల్లలు కొంత సమయం చదువుపై దృష్టి సారించే విధంగా తల్లిదండ్రులు శ్రద్ధ వహించాల్సిన అంశాన్ని వివరించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాల విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకోవాలని, వంద శాతం హాజరు లక్ష్యంగా పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు పనిచేయాలని, పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కాని విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి, పాఠశాలకు తరచుగా వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. పాఠశాల విద్యార్థులను త్వరలో సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శన కోసం తీసుకొని రావాలని, జిల్లా యంత్రాంగం పని చేసే తీరు ను పరిశీలించి కొంత సమయం ఆహ్లాదకరంగా గడుపుతారని, దానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సానుకూల దృక్పథంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**
**డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణలి**
**ప్రజలకు అసౌకర్యం కల్గకుండా ప్రజా పాలన సభలు నిర్వహించాలి**
**నూతన ప్రభుత్వ హయాంలో అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా విధుల నిర్వహణ**
**ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని నీటి పారుదల ప్రాజెక్టుల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు**
**బియ్యం రీసైక్లింగ్ కు పాల్పడే వారి పట్ల అత్యంత కఠిన వైఖరి**
**ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల, ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైంది**
**ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -27 అక్షరం న్యూస్**

సానుకూల దృక్పథంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో కలిసి ప్రజాపాలన గ్రామ,వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు, రాష్ట్రంలోని కుటుంబాల స్థితిగతులు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యులకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలని అన్నారు.గ్రామంలో నిర్వహించే ప్రజా పాలన సభ ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తులను సమర్పించే అవకాశం ఉందని, దీని మేరకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేయాలని మంత్రి ఉన్నతాధికారులకు ఆదేశించారుప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరించే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు జత చేయాలని, రేషన్ కార్డు లేకపోయినా దరఖాస్తులు స్వీకరించాలని ప్రస్తుతం సేకరించిన దరఖాస్తులను పరిశీలించి, నూతన రేషన్ కార్డుల జారీ పై భవిష్యత్తులో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ఎటువంటి సందేహాలు ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని, ప్రజా పాలన సమయంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి వచ్చే అన్ని సందేహాలను నివృత్తి చేయాలని మంత్రి తెలిపారు.ప్రజలు ఎన్నుకున్న నూతన ప్రభుత్వంలో అవినీతికి ఎలాంటి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అవినీతికి తావు లేకుండా అమలు జరగాలని, అధికారులు పూర్తి పారదర్శకంగా అవినీతి రహితంగా విధులు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటిపారుదల శాఖ ప్రాజెక్ట్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు.పేద ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కిలో బియ్యంపై 39 రూపాయల సబ్సిడీ భరిస్తున్నాయని, రేషన్ బియ్యం నాణ్యత పెంచే విధంగా అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందని, అదే సమయంలో కొంతమంది మిల్లర్లు, ఇతర దళారులు కలిసి రేషన్ బియ్యం రీసైకిల్ కు పాల్పడుతున్నారని, వారి పట్ల ఇకపై నూతన ప్రభుత్వం అత్యంత కఠిన వైఖరి అవలంబిస్తుందని, రేషన్ రీసైక్లింగ్ ప్రక్రియ వెంటనే నిలిపివేయాలని మంత్రి హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,లి పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని, మార్పు కావాలనిఆకాంక్షించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగులు సైతం అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రజలు ఆకాంక్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేదవాడి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మహిళలకు అందించిన ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కోట్ల జీరో టికెట్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచామని మంత్రి పేర్కొన్నారు.ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తు దారులను చిరునవ్వుతో స్వాగతించాలని, ప్రతి కేంద్రంలో నిర్లక్ష్యరాస్యుల కోసం సహాయకులను ఏర్పాటు చేయాలని, సజావుగా జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి సిటిజన్ చార్టర్ ను ప్రవేశ పెడుతుందని, ప్రజలకు నిర్దిష్ట కాలంలో సేవలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తే టోకెన్లు జారీ చేయాలని మంత్రి సూచించారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,లి నూతన ప్రభుత్వం ఏర్పడిన 2 రోజులలో రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని, అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.ప్రజాప్రాలన గ్రామసభల సమయంలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులతో పాటు ప్రజలు తమకు ఉన్న ఇతర సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి పరిశీలించాలని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ఏ ఒక్క దరఖాస్తు తిరస్కరించ వద్దని మంత్రి అన్నారు.ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో ఉద్యోగులు, అధికారులు కీలకపాత్ర పోషిస్తారని, ప్రజా పాలన విజయవంతంగా అమలు కావడానికి ప్రభుత్వానికి, ప్రజలకు వారదులుగా ఉద్యోగులు పనిచేయాలని, క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురైతే వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకుని రావాలని, అధికారులు చాలెంజ్ గా తీసుకొని పనిచేయాలని మంత్రి అన్నారు.

సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ప్రజా పాలన కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించామని, దరఖాస్తుదారుడు ముందస్తుగానే దరఖాస్తు నింపి ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే విధంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించే కేంద్రాల వద్ద ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని, నిరక్షరాస్యుల సహాయార్థం అంగన్వాడి టీచర్లను ఆశ కార్యకర్తలను ఏర్పాటు చేశామని, వృద్ధులకు మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేశామని, వచ్చిన ప్రతి దరఖాస్తు కంప్యూటర్లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని , ప్రభుత్వ యంత్రాంగానికి అవసరమైన శిక్షణ అందించామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ , సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంత్, జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష , ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ రావు, డాక్టర్ సంజయ్ కుమార్, చింతకుంట విజయ రమణా రావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి, పెద్దపల్లి అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, పోలీసు ఉన్నతాధికారులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని తహసిల్దార్లు, ఎంపీడీవోలు, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిధి ఆప్కే నికాత్ పీఎఫ్ ప్రావిడెంట్ ఫండ్ పై అవగాహన సదస్సు

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 27 అక్షరం న్యూస్**

నిధి ఆప్కే నికాత్ పిఎఫ్ మీ ముందుకు కార్యక్రమం ద్వారా కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని రైల్వే గుడ్ షెడ్ కార్యాలయంలో బుధవారం పెద్దపల్లి రైల్వే హమాలి కోపరేటివ్ సొసైటీ సభ్యులకు ప్రావిడెంట్ ఫండ్ ఆవశ్యకత కార్మికులకు భద్రత భరోసా పిఎఫ్ ఎన్రోల్మెంట్ ఈసీఆర్ పలు అంశాలపై కరీంనగర్ రీజినల్ పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సంస్థలు ప్రదేశాలలో పనిచేసే కార్మికులు పిఎఫ్ పై అవగాహన కలిగి ఉండాలని యజమానులు కార్మికులకు తప్పకుండా పిఎఫ్ చేయించాలని ప్రమాదవశాత్తు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారి కుటుంబం రోడ్డున పడకుండా పిఎఫ్ భద్రత ఇస్తుందని అన్నారు పిఎఫ్ పెన్షన్ దారులు జీవన్ ప్రమాణం తీసుకోవాలని ఈసీఆర్ ఎన్రోల్మెంట్ పై అవగాహన కల్పించారు ఈ సదస్సులో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ,వెంకట్ రెడ్డి జంగా సంపత్ పిఎఫ్ సంబంధిత అంశాలపై సందేహాలను నివృత్తి చేస్తూ పలు అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు



ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్ ఉపాధ్యక్షులు చిట్టబోయిన మోహన్ డైరెక్టర్లు పాలేటి వెంకటేష్ శ్రీశైలం దాగిటి రవి పెద్దమనుషులు సలేంద్ర రాజు తోకల సతీష్ తోకల వెంకటేష్ అధిక సంఖ్యలో హమాలి కార్మికులు పాల్గొన్నారు

# రైతులకు రైతుబంధు జమ చేయాలి

## కిషన్‌రావు



**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 27, అక్షరం న్యూస్.**

యాసంగి సాగు కోసం సమాయత్తమైన రైతన్నలు రైతుబంధు సాయం కోసం ఎదురుచూస్తున్నా రైతులకు వెంటనే వారి అకౌంట్లో రైతుబంధు జమ చేయాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలోనే నిధుల విడుదలకు అప్పటి ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా, ఎన్నికల కమిషన్ నిబంధనలు ఆటంకంగా మారి రైతుల ఖాతాల్లోకి డబ్బు జమకాలేదు. ఈ నెల 3న ఓట్ల లెక్కింపు పూర్తయి ఫలితాలు ప్రకటించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. ఎన్నికల కోడ్ ఎత్తివేయడంతో ఈ సీజన్‌కు గతంలో మాదిరిగానే రైతుబంధు సహాయాన్ని అందించి వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా పథకం కింద సహాయం అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 28 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమయ్యే ప్రజాపాలన గ్రామ సభల్లో రైతు భరోసా దరఖాస్తులు తీసుకోవాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. దీంతో త్వరలోనే యాసంగి సీజన్ కోసం రైతుబంధు సహాయం అందుతుందని రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఎకరాకు 5 వేల రూపాయల చొప్పున అందించే ఈ సాయంతో రైతులు ఎరువులు విత్తనాలు ఖరీదు చేసుకుని సాగును ప్రారంభిస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ పూర్తికాగానే కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు నిధులను చెల్లించేందుకు ఆదేశాలు జారీ చేసింది. కానీ ఇప్పటివరకు చెల్లింపు చేయకపోవడంతో రైతులు దిక్కు తోచని పరిస్థితులలో పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు న్యాయం చేయాలని కోరారు.

# మహా గణపతి హెూమంలో ఎమ్మెల్యే పూజలు



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 27 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం జరిగిన మహాగణపతి హెూమ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు పెద్దపల్లి నియోజకవర్గ పట్టణ ప్రజలు అష్ట ఐశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అయ్యప్ప స్వామి ఆశీస్సులు దీవెనలు ప్రజలందరి పైన ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు భక్తులు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేత



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:**

రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సెంట్రింగ్ పని చేసే కార్మికులకు ఉచిత లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. తద్వారా స్వామి మాట్లాడుతూ..... అవగాహన లేక చాలామంది కార్మికులు ఈ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు మరియు ఆరు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తాయన్నారు.

# విద్యార్థులకు వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలకు ప్రోత్సహించాలి



**సూర్యాపేట/ గరిడేపల్లి/డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):-**

వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణల కోసం విద్యార్థులు నిత్య పరిశోధనలు చేపట్టాలని కెవికె శాస్త్రవేత్త దొంగరి నరేష్ అన్నారు బుధవారం ఆయన నేరేడుచర్ల లోని శ్రీ అంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని కృషి విజ్ఞాన కేంద్ర వ్యవసాయ సందర్శన లో భాగంగా మాట్లాడారు. విద్యార్థులు చదువులో భాగంగా నూతన ఆవిష్కరణలను కనిపెట్టేందుకు ప్రయత్నాలు చేపట్టాలన్నారు ఈ సందర్భంగా విద్యార్థులకు కృషి విజ్ఞాన కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారీ విధానం మొక్కల పెంపకం ఇరిగేషన్ పద్ధతులు డ్రిప్ సిస్టం వరి సాగులో చీడపీడలతో సస్యరక్షణ చర్యలు చేపట్టడానికి దీపపు కాంతుల విధానం వంటి వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎ. సైదిరెడ్డి ఉపాధ్యాయులు నాగ ప్రసాద్ యాకూబ్ నాగరాజు ఆదినారాయణ రవీందర్ రెడ్డి రాము తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయి(ఢిల్లీ)లో తెలుగు సాంప్రదాయ జానపద కళాఉత్సవంలో పాల్గొననున్న మోడల్ స్కూల్ విద్యార్థి ఊర శివ

కొడకండ్ల,డిసెంబర్26(అక్షరం న్యూస్):జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన ఊర శివ వయస్సు 17,తండ్రి పేరు ఊర సంపత్ ప్రస్తుతం మోడల్ స్కూల్/కళాశాలలో సీఈసి ద్వితీయ సంవత్సరం చదువుతూ తన తాత ఐలమల్లు నుండి వంశ పారంపర్యంగా వస్తున్న మందహెచ్చుల కథను తనదైన శైలిలో ముందుకు తీసుకు పోతున్నాడు.నవంబర్09న కొడకండ్ల జెడ్పిహెచ్ఎస్ కొడకండ్ల లో జరిగిన కళాఉత్సవంలో ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపిక అయ్యి కలక్టరేట్లో నవంబర్14న జరిగిన కళాఉత్సవంలో కూడా ప్రథమ బహుమతి అందుకున్నాడు.ఈ విధంగా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన శివ హైదరాబాద్ లోని మాదాపూర్ సాంస్కృతిక వనరుల శిక్షణా కేంద్రంలో నవంబర్16న జరిగిన రాష్ట్ర స్థాయి కళాఉత్సవంలో ప్రథమ బహుమతి పొంది 06 జనవరి2024న జాతీయ స్థాయి ఢిల్లీలోని బాల్ భవన్ లో జరుగబోవు కళాఉత్సవంలో పాల్గొన బోతున్నాడు.ఈ విధంగా ఎక్కడ కళాఉత్సవం జరిగిన ప్రథమ బహుమతి అందుకుంటున్న శివ ఇటు చదువులో,అటు సాంస్కృతిక కార్యక్రమాలలో తన ప్రతిభను చాటుతున్నాడు.ప్రతిభకు పేదరికం అడ్డు కాదని దానికి తన బహుమతులే నిదర్శనమని,అందరి సహాయ సహకారాలతో నాకు జాతీయ స్థాయిలో కూడా ప్రథమ బహుమతి వచ్చే విధంగా అందరూ ఆశీర్వదించాలని కోరాడు.



# పెట్రోల్ బంక్‌ను ప్రారంభోత్సవం చేసిన మాజీమంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కెటిఆర్






**రాజన్న సిరిసిల్ల జిల్లా/ఎల్లారెడ్డిపేట/అక్షరం న్యూస్ /డిసెంబరు 27 :**

ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన 10 మంది నిరుపేద దళితులకు దళిత బందు పథకం కింద మంజూరైన పెట్రోల్ బంక్ ను బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు మాజీ మంత్రి కెటిఆర్ బుధవారం ప్రారంభోత్సవం చేశారు, రాచర్ల గొల్లపల్లి గ్రామ సర్పంచ్ పాశం సరోజన దేవారెడ్డి ఇటీవల నూతన గృహప్రవేశం చేశారు ,ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం కెటిఆర్ వారి నూతన గృహానికి వెళ్లి వారిచ్చిన అదిత్యాన్ని స్వీకరించారు , అనంతరం రాచర్ల గొల్లపల్లి లో బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వర్కర్ వరద వెళ్ళి సాయిచరణ్ గౌడ్ వివాహామహొత్సవానికీ కెటిఆర్ హాజరై ఆశీర్వదించారు, ఈ సందర్భంగా పలువురు కెటిఆర్ తో సెల్ఫీలు పోటోలు దిగడానికి పోటీ పడ్డారు,అనంతరం రాచర్ల బొప్పాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మొడుసు పద్మా రెడ్డి అన్న కుమారుడు ప్రశాంత్ రెడ్డి అఖిల నూతన వధూవరులను ఆశీర్వదించారు , అక్కడ కూడా పలువురు కెటిఆర్ తో సెల్ఫీలు పోటోలు దిగడానికి పోటీ పడ్డారు అనంతరం ఎల్లారెడ్డిపేట సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు కార్యాలయాన్ని ఇటీవల నిర్మాణం చేపట్టిన కెడిసిసి బ్యాంకు సముదాయాన్ని కిష్టారెడ్డి ఎంఎల్ఏ కెటిఆర్ కు చూపించారు, అనంతరం ఎల్లారెడ్డిపేట మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండాడి వెంకట్ రెడ్డి ఇంటికి వెళ్లి అతని కుమారుడు ,కోడళ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు, వారితో కలిసి కెటిఆర్ పోటో లు దిగారు అనంతరం వారితో కలిసి అల్పాహారం తో పాటు తేనేటి విందును స్వీకరించారు, అక్కడా బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు గోషిక దేవదాస్ కోరిక మేరకు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి తో అతని మనుమరాలి తో కలిసి కెటిఆర్ తో కలిసి పోటోలు దిగారు అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కెటిఆర్ పోటో లు సెల్ఫీలు దిగారు, అనంతరం హారిదాస్ నగర్ కు వెళ్లి ఎల్లారెడ్డిపేట మండల జెడ్ పి టి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు నూతన గృహానికి వెళ్లి నూతన భవన నిర్మాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు భాగా కట్టారని జెడ్ పి టి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు ను అతని అన్న రామారావు లను కెటిఆర్ అభినందించారు, అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమక్షంలో జెడ్ పి టి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు జన్మదినం వేడుకల్లో పాల్గొని కెటిఆర్ కేక్ ?? కౌంటింగ్ చేసి లక్ష్మన్ రావు కు బొప్పాపూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇల్లందుల శ్రీ నివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కెక్ కట్ చేసి ఇరువురి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జెడ్ పి చైర్మన్ న్యాలకొండ అరుణా రాఘవా రెడ్డి, జిల్లా గ్రంథాలయాల చైర్మన్ ఆకునూరి శంకరయ్య , బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, జెడ్ కోఆప్షన్ సభ్యులు చాంద్ బాయి , ఎంపిపి పిల్లి రేణుక కిషన్, ఎంపీటీసీ సభ్యులు పందిళ్ళ నాగరాణి పర్షరాములు గౌడ్, ఎలగందుల అనసూయ నర్సింలు, ల్యాగల శ్రీనివాసరెడ్డి, ఏఎంసీ మాజీ



చైర్మన్ కొండ రమేష్ గౌడ్, మండల్ కోఆప్షన్ సభ్యులు జబ్బర్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీగల ప్రకాష్ గౌడ్, కొండ ఆంజనేయులు గౌడ్ , మురళీమోహన్ గౌడ్, బొప్పాపూర్ ఎంపీటీసీ సభ్యురాలు ఇల్లందుల గీతాంజలి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణ హారి, సర్పంచ్ కొండాపూర్ బాల్రెడ్డి, మాజీ సర్పంచ్ భీమేష్ , మాజీ ఎంపీటీసీ వసంతం , సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు నేవూరి సర్వయ్య గారి పద్మారెడ్డి, జగన్ రెడ్డి, లింగారెడ్డి, నంది కిషన్,మీసం రాజం, ఎడ్ల సందీప్, ఎడ్ల లక్ష్మణ్, శివరామకృష్ణ , సింగారం ఎంపీటీసీ సభ్యులు మధు , ఉప్పుల మల్లేశం , ఎఎంసి మాజీ డైరెక్టర్ తడకల దేవరాజు , వాసరవేణి దేవరాజు, ఉప్పుల రాజిరెడ్డి ,గంట బాలా గౌడ్ , నాగుల ప్రదీప్ గౌడ్, రాజు , అనిల్ , ప్రమోద్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ల అధ్యక్షులు అందె సురేష్ , సిరికొండ నాగరాజు, లక్ష్మారెడ్డి , వివిధ గ్రామాల సర్పంచ్ లు , ఎంపిటీసీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు ,

# పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు...?

**-మాదిగలకా .. మాలలకా..!?**
**-కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్...!**
**-వెంకటస్వామి వారసుడిగా రంగంలోకి గడ్డం వంశీ...?**
**-బారాస నుండి కొప్పుల ఈశ్వర్...?**
**- బిజెపి నుండి ఉద్యమ నేత మందకృష్ణ....?**

**పెద్దపల్లి ప్రతినిధి డిసెంబర్ 27 అక్షరం న్యూస్**









తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఇక మరో నాలుగు నెలల కాలంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి.దేశంలో పార్లమెంట్ ఎన్నికల మూడ్ లోకి రాజకీయ పార్టీలు వెళ్లయి. ఏ పార్టీకి ఆ పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలో దించేందుకు వ్యూహ రచన చేస్తున్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎక్కువ ఎంపీ స్థానాలను కైవసం చేసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది అదే పార్టీ కావడంతో ఇప్పుడు అందరి దృష్టి కాంగ్రెస్ పార్టీ ఉన్నది. అయితే కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడికి అవకాశం ఇస్తుందా, లేక మాల సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలో నిలుపుతుందా అనే దానిపై ఇక్కడ చర్చ జరుగుతుంది.

**వివేక్ వారసడుగా తనయుడు వంశీ...**

పెద్దపల్లి పార్లమెంటు స్థానం అనగానే గుర్తొచ్చే పేరు కాక వెంకటస్వామి. ఈ పార్లమెంటు స్థానం నుండి ఆయన చాలాసార్లు విజయం సాధించారు. ఆయన వారసుడుగా రంగంలోకి దిగిన వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి పార్లమెంటు నుండి ఒకసారి విజయం సాధించారు. పలు రాజకీయ కారణాలవల్ల ఆయన పోటీలో ఉన్న గెలవకపోగా టికెట్ రాక బరిలో లేకుండా పోయారు. అయితే ఈసారి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి వివేక్ తనయుడు వంశీ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తుంది.

కాంగ్రెస్ పార్టీలోనే టికెట్లపై గట్టి పోటీ ఉన్నది కాంగ్రెస్ నుండి చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ తనయుడు వంశీ పోటీపడతారని అంటున్నారు. అయితే కాక తనయులు వివేక్, వినోదులకు రెండు అసెంబ్లీ టికెట్ ఇచ్చారు. ఆ రెండిట్లో వాళ్ళు విజయం సాధించారు ఇప్పుడు మూడో టికెట్ అదే కుటుంబానికి ఇవ్వడం ద్వారా ఓటర్లు ఆదరిస్తారా ఇదో పెద్ద ప్రశ్న ఉత్పన్ అవుతుంది. అయితే ఒకే కుటుంబం నుండి ముగ్గురికి అవకాశం కల్పిస్తే పార్టీలో వ్యతిరేకత వ్యక్తం అవుతుందని ప్రచారం జరుగుతుంది. అలాగే జిల్లాకు చెందిన ఓ కీలక నాయకునికి వివేక్ తో సఖ్యత లేదు. ఈ నేపథ్యంలో వంశీకి టికెట్ వస్తుందా, రాదా అన్నది ప్రశ్నర్థకంగానే ఉంది.

**పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా మళ్లీ బరిలోకి చంద్రశేఖర్..**

గత ఎన్నికల్లో ఓటమి చెందిన వారి పట్ల సానుభూతి ఉంటుందినేది ఎవరు కాదనలేని నిజం. గత పార్లమెంట్ ఎన్నికల్లో కొద్ది తేడాతో ఓటమి చెందిన మాజీ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ ను బరిలో నిలిచే అవకాశాలు కనిపిస్తున్నాయి. గతంలో ఓటమిపాలైన మాదిగ సామాజిక వర్గానికి చెందిన చంద్రశేఖర్ ను ఎన్నికల బరిలో నిలిపితే ఇటు మాదిగ కార్డు, అటు సానుభూతి రెండు కలిసి వస్తాయన్న ప్రచారం పార్లమెంటు పరిధిలో వ్యక్తం అవుతుంది. ఈ అంశంపై కూడా అధిష్టానం దృష్టి సారించినట్టు తెలుస్తుంది.

**బారాస నుండి మాజీ మంత్రి కొప్పుల.,.?**

ప్రతిష్టాత్మకమైన పెద్దపల్లి పార్లమెంటు నుండి టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వరుని రంగంలో దించేందుకు అధిష్టానం దాదాపు సిద్ధమైనట్టు తెలుస్తుంది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం నుండి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన కొప్పుల ఈశ్వర్ రిజర్వేషన్ కారణంగా ధర్మపురి అసెంబ్లీ స్థానం నుండి పలుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉద్యమ కాలం నుండి టిఆర్ఎస్ లో ఉంటూ వస్తున్న కొప్పుల ఈశ్వర్ గత ప్రభుత్వంలో మంత్రిగా సెవలందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో ముఖ్యంగా కోల్ బెల్ట్ ఏరియాలో బలమైన సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న వెంకటేష్ నేతకు బదులు, కొప్పులీశ్వర్ కు ఎంపీ టికెట్ ఇస్తే గట్టి పోటీ ఉంటుందని అధిష్టానం భావిస్తున్నట్టు సమాచారం.

**బిజెపి నుండి మందకృష్ణ మాదిగకు చాన్స్...?**

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ నుండి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా బరిలో నిలిపేందుకు అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తుంది.రెండున్నర దశాబ్దాలకు పైగా ఎస్సీల రిజర్వేషన్ కోసం పోరాడుతున్న ఉద్యమ నాయకుడు మందకృష్ణ మాదిగ కు పెద్దపల్లి పార్లమెంటులో మంచి ఫాలోవింగ్ ఉంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు హైదరాబాదులో నిర్వహించిన మాదిగల సభకు ప్రధానమంత్రి మోడీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీల రిజర్వేషన్ కు తాము అనుకూలంగా ఉన్నట్టు ప్రకటించారు. అప్పటినుండి ఎంఆర్పిఎస్ వర్గం బిజెపి పంచన చేరింది. ఈ నేపథ్యంలో స్వామికార్యం సకార్యం నిర్వహించుకునేందుకు మందకృష్ణ మాదిగ బిజెపి పార్టీ నుండి ఎంపీగా బర్లో నిలిచేందుకు సన్నహాలు చేస్తున్నట్టు సమాచారం.ఈ నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటు స్థానంలో మాదిగలది ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంది. మందకృష్ణను ఎన్నికల బరిలో నిలపడం ద్వారా సీటు కైవసం చేసుకోవడంతో పాటు రాబోవు కాలంలో ఎస్సీ వర్గీకరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు భాజాపాసిద్ధమవుతున్నట్టు తెలుస్తుంది.అయితే పెద్దపల్లి పార్లమెంటు స్థానం నుండి బిజెపి పార్టీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు బలమైన నాయకులు లేకపోవడం మందకృష్ణ మాదిగ కు కలిసి అవకాశం ఉంది.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్/ డిసెంబర్:27**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు ఆయా గ్రామాలలో గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని వీటికోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు దరఖాస్తు చేసుకునే సమయంలో సహకరించాలన్నారు ప్రతి గృహం నుండి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు కాంగ్రెస్ పరిపాలనలో మొదటిసారి ప్రజల దగ్గరకు పాలన ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు గ్రామసభల విజయవంతానికి కార్యకర్తలు నాయకులు సహకరించాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షేక్ గౌస్ జిల్లా కార్యదర్శి లింగం గౌడ్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాసరెడ్డి గంట బుచ్చా గౌడ్ సూడిద రాజేందర్ రాజు నాయక్ చెన్నిబాబు తదితరులు పాల్గొన్నారు



## రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ డిసెంబర్ 27(అక్షరం న్యూస్)**




గంగారం మండలవాహన దారుల పెండింగ్ ఛలాన్ల చెల్లింపుపై ప్రభుత్వం ఇస్తున్న రాయితీ ల సౌకర్యాన్ని మండలం లోని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని గంగారం ఎస్సై దిలీప్ కోరారు ద్విచక్ర వాహనాలు ఆటోలపై ఉన్న పెండింగ్ ఛలానాల చెల్లింపులపై80శాతం రాయితీ ఫోర్ వీలర్స్ హెవీ వాహనాలపై ఉన్న పెండింగ్ ఛలానాల చెల్లింపులపై60శాతం రాయితీని ప్రభుత్వం ప్రకటించి ందని ఎస్సై తెలిపారు అవకాశాన్ని వినియోగించుకోని మండలానికి చెందిన వాహనదారులు పెండింగ్ ఛలానాలను క్లియర్ చేసుకోవాలని ఎస్సై సూచించారు

## ప్రజాపాలన దరఖాస్తులను ఉచితంగా అందిస్తాం

### - ఎంపీడీఓ చంద్రశేఖర్

**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక, డిసెంబర్ 27(అక్షరం న్యూస్):**



డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులను ఉచితంగా అందిస్తామని పినపాక ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బుక్ షాపుల్లో నకిలీ అప్లికేషన్లను సృష్టించి అమ్ముతున్నారని తమ దృష్టికి వచ్చిందని, బుక్ షాపులో లభించే దరఖాస్తులు చెల్లవని తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులు బుక్ షాప్ లో విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి గ్రామపంచాయతీలో జనాభా ప్రతిపదికన కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు.

## సింగరేణిలో జరిగిన ఎన్నికలు ఓట్లు వేసిన కార్మికులు

**ఉదయం7 గంటల నుంచి5 గంటల వరకు పోలింగ్ చేపట్టారు**



**మంచిర్యాలబ్యూరో/డిసెంబరు27,(అక్షరం న్యూస్) :**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సింగరేణి బొగ్గు గని కార్మికుల గుర్తింపు సంఘం ఎన్నికల పోలింగ్ బుధవారం ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి.ఆ క్రమంలో చూస్తే..రీజనల్ లేబర్ కమిషనర్,సింగరేణి ఎన్నికల అధికారి శ్రీనివాసులు ఆదేశాలు మేరకు ఆరోజు సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11ప్రాంతాల్లో పోలింగ్ షురూ అయింది.దాంతో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన ఆ పోలింగ్ కాస్తా సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కొనససాగింది.ముఖ్యంగా సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో 39,773 మంది కార్మికులు వాళ్ళయొక్క అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవలసి ఉంది.ఆ నేపథ్యంలోనే రామగుండం ఏరియాలోని ఆర్జీ-1లో 5404, ఆర్జీ-2లో 3557,ఆర్జీ-3లో 3884 ఓటర్లు కాగా..మొత్తం 12 వేల 8 వందల 45 మంది కార్మికులు ఓటు వేయనున్నారు.6 జిల్లాల పరిధిలోని 11ఏరియాల్లో కార్పొరేట్ లో 1,191 మంది, కొత్తగూడెం ఏరియాలో 23,031 మంది,ఇల్లెందులో 613 మంది, మణుగూరులో 2,452 మంది, రామగుండం-1లో 5,404 మంది,రామగుండం-2 లో 3,557 మంది, రామగుండం-3 లో 3,884 మందిభూపాలపల్లిలో 5,395 మంది ఓటు వినియోగించు కోవాల్సి ఉంది.ఆ తరుణంలో బెల్లంపల్లిలో 998 మంది,మందమర్రిలో 4,838 మంది,శ్రీరాంపూర్ లో 9,149 మంది మొత్తంగా 39 వేల 809 మంది ఉద్యోగ ఓటర్లు ఉన్నారు.ఆ ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా 84 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు

## చిన్నారిని ఆశీర్వదించిన నాగూర్ల.

**హనుమకొండ/ పరకాల /డిసెంబర్ 27, అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన జుక్కాజు కుమారస్వామి కుమారుని జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన మాజీ రైతు రుణ విమోచన చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. వారితోపాటు స్థానిక ఎంపిటిసి దీప దేవేందర్ గౌడ్, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరికేల కిషన్ రావు, సూరపు కిషన్ రావు,కర్ణాకర్ , దేవారావు తదితరులు పాల్గొన్నారు.




## బాధ్యతాయుతంగా విధులు నిర్వహించండి ప్రజాపాలన వార్డు సభలను విజయవంతం చేయండి

**రామగుండం నగరపాలక సంస్థ మేయర్ అనిల్ కుమార్, కమిషనర్ నాగేశ్వర్.**

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 27/అక్షరం న్యూస్:**



భాద్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజా పాలన వార్డు సభలను విజయవంతం చేయాలని రామగుండం నగర పాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్,కమిషనర్ సి హెచ్ నాగేశ్వర్ కోరారు.ప్రజా పాలన వార్డు సభలు గురువారం నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది,అంగన్ వాడీ, మెప్మా సిబ్బంది,ఆర్ పి లతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ప్రజా పాలన వార్డు సభల లక్ష్యాన్ని,విధి విదానాలను వారు వివరించారు.ధరఖాస్తులు సమర్పించడానికి విచ్చేసే వారికి త్రాగు నీటి వసతి, కుర్చీలు , టెంట్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వార్డు సభ కు ఒక రోజు ముందుగానే ఉచితంగా ధరఖాస్తు ఫారాలు అందించి సభలో పూరించిన ధరఖాస్తులతో పాటుగా ఆధార్ కార్డు,రేషన్ కార్డు జిరాక్స్ తీసుకొని రశీదు అందజేయాలని అన్నారు.ఈ సమావేశంలో ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్%--××% డి.శ్రీనివాసులు, డిప్యూటీ కమిషనర్ త్రియంకేశ్వర్ రావు,ఎస్ ఇ చిన్నా రావు,ఇ ఇ సుచరణ్,డిప్యూటీ ఎం ఆర్ ఓ విజయ్ కుమార్,మెప్మా డిఎం సి రజనీ,ఐ సి డి ఎస్ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో 95 శాతం పోలింగ్ నమోదు





- **ఓటు హక్కు వినియోగించుకున్న 37, 501 మంది సింగరేణి కార్మికులు ఉద్యోగులు.**
- **ఉత్కంఠ భరితంగా సాగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు.**
- **ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు.**

గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్27/అక్షరం న్యూస్:

సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం ఎన్నికలు బుధవారం రసవత్తరంగా జరిగాయి.ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రామగుండం రీజియన్ 1 2 3 డివిజన్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో కార్మికులు రహస్య బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఏఐటీయూసీ,ఐ ఎన్ టి యు సి, సిఐటియు, హెచ్ఎంఎస్,బి ఎం ఎస్,విప్లవ కార్మిక సంఘాలు ఆయా గనులు డిపార్ట్మెంట్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల సమీపంలో తమ యూనియన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కార్మికులను ప్రాధేయపడుతూ ప్రచారం నిర్వహించారు.జాతీయ కార్మిక సంఘాల నేతలు కొందరు మంగళవారం రాత్రి నుంచే మద్యం బిరియాని పంపకాలు చేసినట్టు కార్మికులు తెలిపారు.మంగళవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో సామాగ్రితో చేరుకున్నారు.బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి. గనులపై, డిపార్ట్మెంట్లపై పోలీసులు గస్తీ తిరుగుతూ పెట్రోలింగ్ నిర్వహించారు.కేంద్ర కార్మిక శాఖ వారి ఆధ్వర్యం లో రహస్య బ్యాలెట్ పద్దతిలో ఈ ఎన్నికలు జరిగాయి. మొత్తం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.సింగరేణిలో మొట్టమెదటి సారిగా 09.09.1998న, చివరగా 05.10.2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడ్డాయి.ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాలలో 84 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో

01.కార్పొరేట్ ఏరియా సింగరేణి భవన్, హైదరాబాద్04 పోలింగ్ కేంద్రాలు

01 పోలింగ్ కేంద్ర%శీ %02.కొత్తగూడెం (రుద్రంపూర్) ఏరియా06 పోలింగ్ కేంద్రాలు.

03.ఇల్లందు ఏరియా 03 పోలింగ్ కేంద్రాలు

04.మణుగూరు ఏరియ 07 పోలింగ్ కేంద్రాలు

05.రామగుండం ఏరియా -1.11 పోలింగ్ కేంద్రాలు

06.రామగుండం ఏరియా-2. 06 పోలింగ్ కేంద్రాలు

07.రామగుండం ఏరియా%--3

%(అడ్రియాల కలుపుకుని)06 పోలింగ్ కేంద్రాలు

08.భూపాలపల్లి ఏరియా09 పోలింగ్ కేంద్రాలు

09.బెల్లంపల్లి ఏరియా05 పోలింగ్ కేంద్రాలు

10.మందమర్రి ఏరియా11 పోలింగ్ కేంద్రాలు

11.శ్రీరాంపూర్ మొత్తం 84 పోలింగ్ కేంద్రాలలో

బుధవారం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలలో

ఆర్ జి వన్ ఏరియాలోపే 93.17 శాతం పోలయ్యాయి మొత్తం ఓటర్లు 5384 మంది పోలైన ఓట్లు 5044,

ఆర్ జి టు 94.74% పోల్ కాగా మొత్తం ఓటర్లు మూడువేల 556 పోలైన ఓట్లు 3,369.ఆర్ జి 3 93 శాతం పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 3884 కాగా పోలైన ఓట్లు 3612.భూపాలపల్లి డివిజను 94.13% పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 996 కాగా 959 ఓట్లు పోలయ్యాయి.మందమర్రి డివిజను 93.40 శాతం ఓట్లు పోలు కాగా మొత్తం ఓటర్లు 4,835 పోలైన ఓట్లు 4515.శ్రీరాంపూర్ డివిజను 93% ఓట్లు పోలింగ్ నమోదు కాగా మొత్తం 9127 ఓటర్లు కాగా పోలైన ఓట్లు 8491.కొత్తగూడెంలోపే 94.88 శాతం ఓట్లు పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 2326 కాగా 2207 ఓట్లు పోలయ్యాయి.ఇల్లందు ఏరియాలోపే 98.37 శాతం ఓట్లు పోలు కాగా మొత్తం ఓటర్ల సంఖ్య 614 పోలైన ఓట్లు604.మణుగూరు ఏరియాలోపే 97.06% ఓట్లు పోలుకాక మొత్తం ఓటర్ల సంఖ్య 2450 కాగా పోలింగ్ అయిన ఓట్లు 2378 ఓట్లు పోలయ్యాయి.సి ఓ ఆర్ పి ఏరియాలోపే 96.47% ఓట్లు పోల్ కాగా మొత్తం ఓటర్ల సంఖ్య 1 191 కాగా పోలైన ఓట్లు 1149.మొత్తం 11 డివిజన్లలోపే సింగరేణి వ్యాప్తంగా 95% పోలింగ్ శాతం నమోదు చేసింది.మొత్తం ఓటర్ల సంఖ్య 39వేల ఎనిమిది వందల ఐదు కాగా 37 వేల 501 ఓట్లు పోలింగ్ అయ్యాయి.ఏరియాల వారిగా ఎక్కడి పోలింగ్ కేంద్రాల్లో అక్కడ ఓట్ల లెక్కింపు సాయంత్రం ఏడు గంటల నుండి ప్రారంభమైంది రాత్రి 11 లేదా 12 గంటల వరకు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ కార్మిక సంఘం విజయ సాధించిందో ఫలితాలు వెలువడనున్నాయి. రామగుండం రీజియన్ లోని మూడు డివిజన్లో ఏఐటి యుసి ఐఎన్టీయూసీ మిగతా కార్మిక సంఘాలు తాము గెలిచామంటే తాము గెలిచామంటూ సర్వేల ఫలితాలను ముందే వెల్లడించుకుంటూ కార్మిక వర్గంలో చర్చకు దారి తీస్తున్నాయి.ఏ కార్మికుని కదిలించిన గుర్తింపు సంఘం గా ఐ ఎన్ టి యు సి,ఏ ఐ టి యు సి ఏ సంఘం గెలుస్తుందో అనే చర్చ కార్మిక వర్గంలో మొదలైంది.









# ప్రజా పాలన కార్యక్రమం మున్సిపల్ సిబ్బంది పకడ్బందీగా నిర్వహించాలి

**మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్**



పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 27 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి ప్రజా పాలన కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని కమిషనర్ ఆకుల వెంకటేష్ అన్నారు ఈ సందర్భంగా బుదవారం మున్సిపల్ కార్యాలయంలో వార్డ్ ఆఫీసర్లు మెప్మా ఆర్పీ మరియు ఓబీలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు గ్యారంటీల అమలు కార్యక్రమానికి సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తులను నేటి నుంచి 28-12-2023 రోజున నుండి 6-1-2024 వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని దరఖాస్తులు సమర్పించడానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారికి ఉన్నటువంటి అనుమానాలను నివృతం చేయాలని నేటి నుండి ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మూడు వార్డులు మరియు మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 6.00 గంటల వరకు మూడు వార్డులు చొప్పున 31 మరియు 1వ తేదీ మినహా వచ్చే జనవరి నెల 6వ తేదీ వరకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ప్రజా పాలన దరఖాస్తులు ఆ వార్డ్ ఆఫీసర్లు మరియు మెప్మా ఆర్పీలు ఇంటింటికి వచ్చి దరఖాస్తు ఫారాలు ఇంటి యజమానులకు అందించడం జరుగుతుందని అట్టి ఫారాలను నింపిన తర్వాత మీ యొక్క వార్డుల్లో నిర్వహించేటటువంటి ప్రజాపాలన కార్యక్రమం రోజున ఆఫీసర్లకు అందజేయాలని అన్నారు అలాగే జనరల్ దరఖాస్తు ఫారాలు కూడా మీ యొక్క వార్డులలో మీ యొక్క వార్డ్ ఆఫీసర్ నేటి నుండి వచ్చే నెల ఆరు తారీకు వరకు అందుబాటులో ఉండడం జరుగుతుందని అట్టి జనరల్ దరఖాస్తు ఫారాలు మీ వార్డ్ ఆఫీసర్ కు అందజేయగలరని అన్నారు ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లను మరియు ప్రజా ప్రతినిధులను పాల్గొనెల చూడాలని మున్సిపల్ సిబ్బందికి వార్డు ఆఫీసర్లకు తెలియజేశారు ఈకార్యక్రమంలో మేనేజర్ శివప్రసాద్ ఏఈ సతీష్ మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

**ప్రజా పాలన షెడ్యూల్**

1) తేదీ 28-12-2023 రోజున వార్డు 1,2,3, ఉదయం 8.00 గం నుండి మద్యాహ్నం 12.00 వరకు మరల వార్డు 4,5,6 మద్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 6.00 వరకు

2) తేదీ 29-12-23 రోజున వార్డు 7,8,9 ఉదయం 8.00 గం నుండి 12.00 వరకు మరల వార్డు 10,11,12 మధ్యాహ్నం 12 గం నుండి సాయంత్రం 6.00 వరకు

3) 30-12-23 రోజున వార్డు 13,14,15 ఉదయం 8.00 గం నుండి మధ్యాహ్నం 12.00 వరకు మరల వార్డు 16,17,18 మధ్యాహ్నం 2.00 గం నుండి సాయంత్రం 6.00 వరకు 4) 2-1-2024 రోజున వార్డు 19,20,21 ఉదయం 8.00 గం నుండి మద్యాహ్నం 12.00 వరకు మరల వార్డు 22,23,24 మద్యాహ్నం 2.00 గం నుండి సాయంత్రం 6.00 గం వరకు 5)తేదీ 3-1-2024 వార్డు 25,26,27 ఉదయం 8.00 గం నుండి 12.00 గం వరకు మరల వార్డు 28,29,30 మద్యాహ్నం 2.00 గం నుండి సాయంత్రం 6.00 వరకు 6)తేదీ 4-1-2024 వార్డు 31,32,33 ఉదయం 8.00 గం నుండి మద్యాహ్నం 12.00 గం వరకు మరల వార్డు 34,35,36 మద్యాహ్నం 2.00 గం నుండి సాయంత్రం 6.00 వరకు అని తెలిపారు ఈ కార్యక్రమం పెద్దపల్లి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# తండ్రి బాటలో తనయుడు...

**ఏదైనా ప్రజా సమస్య తన దృష్టికి వెళితే తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తున్న.తుమ్మల యుగేందర్.**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / డిసెంబర్ 27 /అక్షరం న్యూస్ :/

ఖమ్మం నగరంలో39వ డివిజన్ బోనకల్ క్రాస్ రోడ్ లో ప్రాంతంలో నిత్యం రద్దీగా ఉండే మెయిన్ రోడ్ లో గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన నాణ్యత లోపంతో వర్షం నీరు మురికి నీరు నిత్యం రోడ్డుపై చేరడంతో గుంటలు పడి ఆ ప్రాంతవాసులుకు ప్రయాణికులకు అనేక ఇబ్బందులు తలెత్తడంతో స్థానిక ప్రజలు కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు తుమ్మల యుగేందర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించి కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేయించి సమస్యను పరిష్కరించారు. దీంతో గత కొన్నేళ్లుగా గత ప్రభుత్వంలో పాలకులకు ఎన్నో మార్లు ఈ సమస్యను వివరించిన కనీసం పట్టించుకోలేదు అని కానీ ఈ విషయాన్ని యుగేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి పనులు ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు ప్రయాణికులు హర్ష వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన రవీందర్ రెడ్డి



మద్నూర్ / డిసెంబర్ 27(అక్షరం న్యూస్ -కామారెడ్డి )

బాన్సువాడ పట్టణానికి చెందిన యువకుడు కబీర్ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పోయిన విషయం పాఠకులకు తెలిసిన విషయం. బాన్సువాడ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి కబీర్ ఇంటికి వెళ్లి వారి యొక్క కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్య సహాకారాలు అందించారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన కబీర్ కుటుంబ సభ్యులకు అన్ని రకాలుగా కాంగ్రెస్ పార్టీ ద్వారా సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. యువకులు ప్రయాణాలు చేసేటప్పుడు వాహనాలను మెల్లిగా నడిపించి సురక్షితంగా ఇంటికి చేరకోవాలని నియోజక వర్గ వాహనదారులకు సురక్షిత ప్రయాణం చేసి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఉండాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రవీందర్ రెడ్డి తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసాని శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ సింగ్, షేక్ అక్బర్, అంజాద్ ఖాన్, రహీం, అఫ్రోజ్ వాజీద్ ఖాన్, షౌకత్ తదితరులు ఉన్నారు.

# నేటి నుండి (ప్రజాపాలన) "అభయహస్తం" దరఖాస్తుల స్వీకరణ

- **అన్ని పథకాలకు ఒకే అప్లికేషన్**
- **తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి..**



కరీంనగర్,తిమ్మాపూర్ డిసెంబర్ 27(అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభయ హస్తం పేరుతో ప్రజాపాలన గ్రామసభలలో తిమ్మాపూర్ మండలంలోని గ్రామాల నిరుపేదలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను అమలు పరచడం జరుగుతుందని ఒక కుటుంబానికి-ఒక దరఖాస్తు' పేరుతో ఇంటి వద్దకే ప్రభుత్వం దరఖాస్తులను పంపిస్తోంది. 'ప్రజా పాలన' పేరుతో తేదీ 28 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీలను ఫోకస్ చేస్తూ పకడ్బందీగా దరఖాస్తులను స్వీకరించాలని జారీ చేయడంతో రేషన్కార్డు కలిగిన పేద కుటుంబాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారని తిమ్మాపూర్ మండల అధ్యక్షుడు మోరపల్లి రమణా రెడ్డి అన్నారు.

# రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో బండి భేటీ



హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తో బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా కరీంనగర్ నుంచి తిరుపతికి వారానికి 4 రోజులు రైలుని నడపాలని విన్నవించారు. బండి సంజయ్ వినతికి రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే కరీంనగర్-హసన్పర్తి కొత్త రైల్వే లేన్ ÷నైల్ లోకేషన్ సర్వే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ వద్ద ఆయా రైళ్లను నిలిపేసే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు అశ్వినీ వైష్ణవ్ సూచించారు. పెద్దపల్లి-నిజామాబాద్ రైల్వేలైన్‌కు సంబంధించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపర్చాలని మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఆదేశించారు.

## మానవజాతికి మేలు చేసిన సర్ లూయిస్ పాశ్చర్

**• టీకాలతో వ్యాధులను దూరం చేసిన మహానుభావుడు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్



సర్ లూయిస్ పాశ్చర్... మానవజాతికి గొప్ప మేలు చేసిన జీవ శాస్త్రవేత్త. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా 'వ్యాక్సినేషన్' ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. లూయీ పాశ్చర్ డిసెంబరు 27, 1822లో జన్మించిన ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు 'పాశ్చరైజేషన్' అంటారు. రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సిన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు.పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్ సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు.

## దుమారం రేపుతున్న కొలికపూడి వ్యాఖ్యలు

**చర్యలు తీసుకోవాలంటూ ఆర్జీవి ఫిర్యాదు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

వివాదాస్పద దర్శకుడు రాంగోపాల్ వర్మపై అమరావతి ఉద్యమనేత కొలికపూడి శ్రీనివాసరావు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. సమాజానికి కంటకంగా మారిన రాంగోపాల్ వర్మ తలను నరికి తెచ్చిన వారికి రూ. కోటి నజరానా చెల్లిస్తానంటూ ఓ టీవీ చానల్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై రాంగోపాల్ వర్మ రియాక్ట్ అయ్యారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. 'మొదట సోషల్ మీడియాలో ఫిర్యాదు చేసిన ఆయన తర్వాత డీజీపీ ఆఫీసుకు వెళ్లి ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు రూ. కోటి ఆఫర్ ప్రకటించిన కొలికపూడి శ్రీనివాసరావుపై, ఆయనను రెచ్చగొట్టేలా మాట్లాడిన యాంకర్ సాంబశివరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోలని కోరారు.

టాలీవుడ్ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన 'వ్యూహం' చుట్టూ వివాదాలు నడుస్తూ ఉన్నాయి. చంద్రబాబు ప్రతిష్టని దెబ్బతీసేలా ఈ సినిమా తెరకెక్కించారని, ఆ సినిమా రిలీజ్ ని అడ్డుకోవాలంటూ టీడీపీ నాయకులు.. కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ విషయం పై నిరసనలు, డెబిట్ లు జరుగుతూ వస్తున్నాయి. ఈక్రమంలోనే ఇటీవల ఓ ప్రైవేట్ టీవీ ఛానల్ లో అమరావతి ఉద్యమం నేత కొలికిపూడి శ్రీనివాసరావు ఆర్జీవీ గురించి మాట్లాడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రామ్ గోపాల్ వర్మ తల తీసుకువస్తే కోటి రూపాయల నజరనా ఇస్తానంటూ కొలికిపూడి శ్రీనివాసరావు పదేపదే మాట్లాడారు. ఇక ఈ విషయం పై ఆర్జీవీ రెస్పాండ్ అవుతూ నేడు డిజిపి కార్యాలయానికి చేరుకున్నారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కోలికపూడి శ్రీనివాసరావు పై డిజిపికి ఫిర్యాదు చేశారు. రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వ్యూహం సినిమా విడుదల అవుతున్న సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నిజ జీవిత ఘటనల ఆధారంగా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా విడుదలను నిలిపివేయాలంటూ నారా లోకేశ్ ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించారు. ఈ సినిమాను రిలీజ్ చేయకుండా ఆపాలంటూ నారా లోకేశ్ కోర్టును కోరారు. దీనిపై న్యాయస్థానంలో విచారణ జరుగుతుంది. ఆర్జీవి వ్యూహం మూవీలో చంద్రబాబు, లోకేశ్, చిరంజీవి, పవన్ కల్యాణ్ లను కించపరిచేలా చూపించారంటూ అభిమానులు ఆరోపిస్తున్నారు.

# రావమ్మ మహాలక్ష్మి..రావమ్మా!

**• షర్మిల కోసం కాంగ్రెస్ నేతల ఆరాటం**
**• కాంగ్రెస్ రాజకీయాల్లో ఇప్పుడుంతా ఇదే చర్చ**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్



ఎపి రాజకీయాల్లో ఇప్పుడు కాంగ్రెస్ హాట్ టాపిక్గా మారింది. దీనికితోడు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో మకాం వేశారు. నిజానికి ఎపి కాంగ్రెస్లో సమర్ధ నేత లేదా, గట్టి నాయకుడు లేడనే చెప్పాలి. తెలంగాణలో అధికాంలోకి వచ్చాక ఇప్పుడు ఎపిలోనూ అధికారం సాధించడమెలా అన్న చర్చ సాగుతోంది. ఈ క్రమంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్లో చేరుతారని, ఆమె పిసిసి చీఫ్ అవుతారని ప్రచారం సాగుతోంది. కర్ణాటక, తెలంగాణలో గెలుపు తర్వాత దక్షిణాదిన బలం పెంచుకోవాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. పదేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్పైనా ఫోకస్ చేస్తోంది. ఏపీ కాంగ్రెస్ నేతలతో అధిష్టానం సమావేశం ఉద్దేశ్యం కూడా ఇదేనని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. అసలు.. ఏపీ రాజకీయాలపై షర్మిల ఆలోచన ఏంటన్నది తెలియాల్సి ఉంది. తన అన్న జగన్కు వ్యతిరేకంగా షర్మిల రాజకీయం చేస్తారా అన్నది చూడాలి. ఆమె అక్కడ అధికా జగన్ను ఢీకొంటారా అన్న చర్చ సాగుతోంది. ఇదిలావుంటే.. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భవిష్యత్ ఎంటన్నది ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి కండిషన్స్ లేకుండా కాంగ్రెస్కు మద్దతిచ్చి బరి నుంచి తప్పుకున్నారు. అయితే.. అంతకుముందు కాంగ్రెస్లో వైఎస్ఆర్టీపీ విలీనంపై పలుమార్లు చర్చలు జరిగినా ఫలించలేదు. కానీ.. సార్వత్రిక ఎన్నికల వేళ షర్మిల టాపిక్ మరోసారి తెరపైకి వస్తోంది. షర్మిల పొలిటికల్ ఫ్యూచర్పై.. ఆమె ఏం ఆలోచిస్తున్నారనే అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఇవాళ ఢిల్లీలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చల్లో షర్మిల ఎపిసోడ్పై ఫోకస్ చేసే అవకాశం ఉంది. నిజానికి.. గతంలో కాంగ్రెస్తో జరిపిన చర్చల సమయంలోనే పార్టీని విలీనం చేసి.. ఏఐసీసీలో కీలక పదవిని షర్మిల ఆశించినట్లు తెలిసింది. దానికి తగ్గట్లుగానే.. తెలంగాణ ఎన్నికలు ముగిసిన తర్వాత ఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టి షర్మిలను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది. నిజానికి తెలంగాణలో విజయం తర్వాత ఏపీపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెంచింది. ఏపీలోనూ పుంజుకుని పునరుత్తేజం వచ్చేలా కృషి చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ దిశగా పయనించేందుకు ఏపీ కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరుపుతోంది. ఇప్పటికే.. ఏపీ కాంగ్రెస్ ఇన్ఛార్జ్గా మాణిక్యం ఠాకూర్కు బాధ్యతలు అప్పగించింది. తెలంగానలో పరా÷-టీ విజయానికి కృషి చేసిన ఠాకూర్ ఇక్కడా పావులు కదిపే అవకాశం ఉంది.

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతల సమావేశంలో.. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఏపీలో కాంగ్రెస్ బలోపేతం, ఇండియా కూటమి పొత్తులు, చేరికల అంశాలపైనా అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. అదేసమయంలో.. వైఎస్ షర్మిల చేరికపై క్లారిటీ రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. షర్మిల చేరికపై హై కమాండ్ నిర్ణయం తీసుకుంటుందని.. ఆమె చేరిక ఏపీ కాంగ్రెస్కు బూస్టప్ అవుతుందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ గిడుగు రుద్రరాజు అన్నారు. అందుకు.. షర్మిల కూడా ఇంటర్నల్గా కాంగ్రెస్ అధిష్టానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. దాంతో.. షర్మిలకు కీలక బాధ్యతలు అప్పగించాలన్ననిర్ణయానికి హైకమాండ్ వచ్చినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో గణనీయంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

తెలుగు రాష్ట్రాల్లో చలితీవ్రత క్రమంగా పెరుగుతోంది. రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయి. తెల్లవారి 7 గంటలైనా సూర్యుడు కనిపించని పరిస్థితి నెలకొంది. ఓ వైపు పొగమంచుతో ప్రమాదాలు జరుగుతున్నాయి. మరోవైపు విపరీతమైన చలితో ప్రజలు ఇళ్లనుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. చలినుంచి ఉపశమనం కోసం చలిమంటలను ఆశ్రయిస్తున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొమంచు కమ్మేయడంతో రహదారులు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వికారాబాద్ జిల్లా తాండూరులో పొగమంచుకమ్మేసింది. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు 8 డిగ్రీలకు పడిపోయాయి. మరోవైపు యాదాద్రిలోనూ పొగమంచు కమ్మేయడంతో ఇటు స్థానికులు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన పొగమంచు కురుస్తుండటంతో స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులు స్కూలుకు వెళ్లాలంటే భయపడుతున్నారు. ఇటు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై మంచు కురుస్తుండడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పొగమంచుకమ్మేయడంతో రహదారులు కనిపించక అవస్థలు పడుతున్నారు. మరోవైపు దట్టంగా అలముకున్న పొగ మంచు ప్రకృతి ప్రేమికులను



ఆకట్టుకంటోంది. తెల్లవారుజామును కురుస్తున్న మంచు తుంపరలను ప్రకృతి ప్రేమికులు ఎంజాయ్ చేస్తున్నారు. అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో మంచు కొండలు కాశ్మీరును తలపిస్తున్నాయి. సూర్యోదయం వేళ వెండికొండల్లా మెరుస్తున్న వంజంగి మేఘాలకొండ అందాలను ఆస్వాదించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. కాగా పాడేరును దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఇక్కడి ఉష్ణోగ్రతలు 11 డిగ్రీలుగా నమోదు అయ్యాయి. ఇకపోతే పొగమంచు ప్రాణాలు మీదకు తీసుకొస్తోంది. ఉదయాన్ని ప్రయాణించే వాళ్లంతా అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. ఎంత జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తున్నా ప్రమాదాలు మాత్రం ఆగడంలేదు. మొన్నటికి మొన్న మంచు ప్రభావంతో తెలంగాణలో రెండు ప్రమాదాలు జరిగాయి. అందులో ఆరుగుగు మృత్యువాత పడ్డారు. ఇప్పుదు వైజాగ్లో కూడా అలాంటి ప్రమాదమే జరిగింది. విశాఖ కొమ్మాది కూడలి వద్ద వరుసగా ఐదు వాహనాలు ఢీ కొన్నాయి. ప్రాణ నష్టం మాత్రం జరగలేదు. కొమ్మాది జంక్షన్ వద్ద ముందు ప్రైవేట్ బస్సు , ట్యాంకర్ ఢీ కొట్టింది. ముంచు కారణంగా ఆ ప్రమాదాన్ని పసిగట్టలేకపోయిన కార్లు కూడా దా వాహనాలను ఢీకున్నాయి. ఏకంగా మూడు కార్లు ఆ వెహికల్స్ను ఢీ కొట్టాయి. ఐదు వాహనాలు ఢీ కొన్న ఘటనతో కొమ్మాదిలో పూర్తిగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రమాదానికి అటూ ఇటూ భారీగా వాహనాలు జామ్ అయ్యాయి. అసలే పొగమంచు ఇటు ట్రాఫిక్, చలి కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. గంటల తరబడి రోడ్డుపైనే ఉండిపోవాల్సి వచ్చింది.

# అధైర్య పడకండి.. అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఆప్తులను కోల్పోయిన వారికి కెటిఆర్ పరామర్శలు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

'అధైర్య పడకండి.. అన్ని విధాలుగా అండగా ఉంటా' అని ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భరోసానిచ్చారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో పర్యటించారు. కొత్త జంటలను ఆశీర్వదిస్తూ, ఆప్తులను కోల్పోయిన కుటుంబాలను పరామర్శిస్తూ, గ్రామాల్లోని పలువురిని పలకరించారు. వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనారోగ్యంతో ఉన్న వారిని దవాఖానలో చేర్పించి బాగుచేస్తానని ధీమానిచ్చారు. హైదరాబాద్ నుంచి బయల్దేరిన కేటీఆర్ ఉదయం 11.30 గంటలకు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లికి చేరుకున్నారు. సోషల్ మీడియా కార్యకర్త సాయికృష్ణ వివాహం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అక్కడి నుంచి బొప్పాపూర్కు చేరుకుని ఇటీవల వివాహం చేసుకున్న ప్రశాంత్రెడ్డి, అఖిల దంపతులను ఆశీర్వదించారు. అనంతరం రెడ్డి సంఘం మండలాధ్యక్షుడు గుండాడి వెంకటరెడ్డి నివాసానికి చేరుకుని నాలుగు రోజుల క్రితం వివాహం చేసుకున్న నరేశ్రెడ్డి, చందన నూతన



వధూవరులను ఆశీర్వదించారు. ఎల్లారెడ్డిపేటలో నూతనంగా నిర్మించిన సహకార సంఘ భవనాన్ని సందర్శించారు. సంఘ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డితోపాటు డైరెక్టర్లను అభినందించారు. హరిదాస్నగర్లో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్రావు గృహ ప్రవేశానికి హాజరయ్యారు. అక్కడే జడ్పీటీసీ లక్ష్మణ్రావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ ఇ÷-లలెందుల శ్రీనివాస్రెడ్డి జన్మదిన వేడుకలకు హాజరయ్యారు. అదే గ్రామంలో దళిత బంధు పథకం కింద ఏర్పాటు చేసిన 'నయార' పెట్రోల్ బంక్ను ప్రారంభించారు. అక్కడి నుంచి ముస్తాబాద్ మండలం చేరుకుని అయ్యప్ప ఆలయంలో జరిగిన మహాపడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్పలతో కలిసి సహాపంక్తి భోజనం చేసి మండల కేంద్రంలోని బీఆర్ఎస్ యూత్ నాయకుడు గుణశేఖర్ సోదరి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అక్కడి నుంచి పోతుగల్కు చేరుకుని గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతంతో చనిపోయిన హెల్పర్ జంగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను, గంభీరావుపేట మండలం శ్రీగాధలో పార్టీ సీనియర్ నాయకులు మాణిక్రావు, చొక్కారావు కుటుంబ సభ్యులను, మండల కేంద్రంలోని ఎంపీటీసీ దేవేందర్, పార్టీ పట్టణాధ్యాక్షుడు వెంకట్ యాదవ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## సముద్ర భద్రతపై ప్రధాని మోడీ దృష్టి

**సౌదీ నేతలతో మోడీ చర్చలు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్ సముద్ర భద్రతపై ప్రధాని మోడీ సౌదీ అరేబియా ప్రిన్స్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో చర్చించినట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. భారత్ మరియు సౌదీ అరేబియా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్య భవిష్యత్తుపై హెచ్‌ఆర్‌హెచ్ మొహమ్మద్ బిన్ సల్మాన్‌తో ప్రధాని చర్చలు జరిపినట్లు పిఎంఓ కార్యాలయం బుధవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో తెలిపింది. పశ్చిమాసియా పరిస్థితులపై అభిప్రాయాలను పంచుకున్నారని,ఉగ్రవాదం, హింస మరియు ప్రాణ నష్టానికి సంబంధించిన ఆందోళనలపై చర్చించినట్లు పేర్కొంది. ఈ ప్రాంతంలో శాంతి, సుస్థిరత, భద్రత కోసం భారత్‌తో కలిసి పనిచేయడానికి ఆయన సుముఖత వ్యక్తం చేశారని వెల్లడించింది. సముద్ర భద్రత, నావిగేషన్ స్వేచ్ఛను కొనసాగించాల్సిన అవసరాన్ని ఇరువురు నేతలు ఉద్ఘాటించినట్లు ఆ ప్రకటనలో తెలిపింది. ఏడెన్ గల్ఫ్ మరియు అరేబియా సముద్రంలో సరుకు రవాణా నౌకలపై దాడుల ముప్పు పెరుగుతున్న నేపథ్యంలో ఈ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.

## పార్లమెంట్ భద్రతపై మోడీ మౌనం: డెరెక్ ఒబ్రెయిన్

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్ పార్లమెంట్ భద్రతా వైఫల్యంపై ప్రధాని మోడీ ప్రభుత్వం మౌనం వహిస్తోందని తృణమూల్ కాంగ్రెస్ నేత డెరెక్ ఒబ్రెయిన్ బుధవారం విమర్శించారు. ప్రధాని మోడీ హయాంలో పార్లమెంట్ చీకటి గది, అగాథంలా మారిందని ధ్వజమెత్తారు. 2001లో పార్లమెంటు దాడి తర్వాత, అప్పటి ప్రధాని మరియు హోం మంత్రి లోక్‌సభ మరియు రాజ్యసభలో ప్రకటనలు ఇచ్చారని అన్నారు. పార్లమెంటు రికార్డుల ప్రకారం.. 2001 డిసెంబర్‌లో పార్లమెంటుపై దాడి జరిగిన తర్వాత ఉభయసభల్లో చర్చ జరిగింది. అప్పటి హోం మంత్రి ఎల్.కె. అద్వానీ సమాధానమివ్వగా, ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి ఉభయసభల్లోనూ జోక్యం చేసుకున్నారు‘ అని ఒబ్రెయిన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. 2023 పార్లమెంటు భద్రతా వైఫల్యంపై మోడీ ప్రభుత్వం మౌనం వహించిందని మండిపడ్డారు. హోంమంత్రి ప్రకటన చేయాలని డిమాండ్ చేసినందుకు 146 ప్రతిపక్ష ఎంపిలు సస్పెండ్ అయ్యారని ధ్వజమెత్తారు.

## బంగ్లా చొరబాట్లపై బిఎస్ఎఫ్ వినూత్న ప్రయోగం

- **ముళ్ల కంచె వెంబడి తేనెటీగల పెంపకం**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్ భారత్-బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి మన దేశంలోకి అక్రమ చొరబాట్లు రోజురోజుకు ఎక్కువవుతున్నాయి. ఈ నేపథ్యంలో చొరబాట్లను కట్టడిచేసేందుకు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. తేనెటీగల సాయంతో చొరబాట్లను అడ్డుకునేందుకు సన్నాహాలు చేస్తున్నది. పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిన బీఎస్ఎఫ్.. ప్రయోగం విజయవంతమైతే పెద్ద ఎత్తున తేనెటీగల పెంపకాన్ని చేపట్టేందుకు సిద్ధమైంది. బంగ్లాదేశ్ సరిహద్దుల నుంచి తరచూ భారత్‌లోకి చొరబాట్లు చోటుచేసుకున్నాయి. అక్రమంగా దేశంలోకి వస్తున్న వారిని సరిహద్దు భద్రతా బలగాలు నిలువరిస్తున్నప్పటికీ.. వారి కన్నుగప్పి ఏదో ఒక చోటు నుంచి దేశంలోకి చొరబడే వాళ్లు చొరబడుతూనే ఉన్నారు. అందుకే ఈ చొరబాట్ల కట్టడికి తేనెటీగలను వినియోగించుకుంటే బాగుంటుందేమోనని బీఎస్ఎఫ్ ఎ÷-లాన్ చేసింది. ఎ÷-లాన్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వ చొరవతో ఇప్పటికే బార్డర్‌లో తేనెటీగల పెంపకాన్ని ప్రారంభించింది. పైలట్ ప్రాజెక్ట్‌లో భాగంగా బీఎస్ఎఫ్ భారత్-బంగ్లాదేశ్ మధ్య 4.96 కిలోమీటర్ల పొడవున ముళ్ల కంచెను ఏర్పాటు చేసింది. ఈ ముళ్ల కంచె వెంబడి బాక్సులను ఏర్పాటు చేసి వాటిలో తేనెటీగలను పెంచాలని బీఎస్ఎఫ్ లక్ష్యంగా పెట్టుకున్నది.

# రతన్ టాటా జీవితం స్ఫూర్తిదాయకం

- **టాటా సామ్రాజ్య విస్తరణ**
- **లక్షలాదిమందికి బతుకు దారి**
- **నేడు రతన్ టాటా పుట్టిన రోజు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

పది వేల కోట్ల రూపాయలుగా ఉండవలిసిన ఒక వ్యాపార సామ్రాజ్యాన్ని ఒక్కడు ఒకే ఒక్కడు తన యుక్తి తో,తన వ్యాపార నిపుణతతో ఆరు లక్షల కోట్లకు ఎగబాకేలా చేసాడు. దాదాపు ఏడు లక్షల మందికి ఉపాధినిస్తూ,నూట యాభై ఏళ్ళ చరిత్ర కలిగిన టాటా గ్రూప్‌ను అందనంత ఎత్తులో నిలబడేలా చేసాడు. నేడు ఉప్పు నుండి ఉక్కు వరకు టీ నుండి ట్రక్కుల వరకు ఇలా ప్రతి వ్యాపారంలో ఖచ్చితంగా టాటా పేరు వినిపిస్తుంది. ఇంతటి ఘన చరిత్రను టాటా గ్రూప్ కు కట్టబెట్టేలా చేసాడు అతను. అతనే రతన్ టాటా. కొన్ని కోట్ల మంది భారతీయులకు ఆదర్శప్రాయుడు ఈ జీవన విజేత. 1937 డిసెంబర్ 28 న దేశంలోనే ధనిక కుటుంబంలో జన్మించాడు రతన్ టాటా. ఏడేళ్ల వయసులోనే తల్లి తండ్రులిద్దరూ విడిపోవటంతో నాయనమ్మ దగ్గర పెరగవలిసి వచ్చింది. తన చదువును అమెరికాలోనే పూర్తి చేసుకొని ఆర్‌జెడి టాటా పిలుపు మేరకు జంషెడ్ పూర్ లోని టాటా స్టీల్ కంపెనీలో అప్రెంటీస్ గా తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు రతన్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త ఆలోచనలతో, తన నైపుణ్యంతో టాటా కంపెనీలో ఒక ఉత్తమ ఉద్యోగిగా ఎదిగగలిగాడు రతన్. ఆ విధంగా కొన్ని సంవత్సరాలు ఉద్యోగిగా పనిచేసిన తరువాత 1991 లో టాటా నుండి టాటా గ్రూప్ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించాడు రతన్. అప్పట్లో ఈ నిర్ణయాన్ని బోర్డు అఫ్ మెంబెర్స్ లో చాలా మంది వ్యతిరేకించారు. అనుభవం లేని రతన్ చేతిలో ఇన్ని కోట్ల వ్యాపార సామ్రాజ్యం నడవలేదని అందరు వాదించారు. కానీ వారికి ఆనాడు తెలియదు పాపం ఇతడే టాటా గ్రూప్ ను దశదిశలా వ్యాపించే ఘనుడు అవుతాడని... చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత టాటా గ్రూప్‌లో సమూల ప్రక్షాళన చేసాడు రతన్. రాత్రి పగలు కష్టపడి పదివేల కోట్ల రూపాయల వ్యాపార సామ్రాజ్యాన్ని తన అసాధారణ వ్యాపార నైపుణ్యంతో ఆరు లక్షల కోట్ల విలువ చేసే కంపెనీగా మార్చాడు రతన్. దేశ వాణిజ్య , పారిశ్రామిక పురోగతిలో కీలక పాత్ర పోషించాడు. నేడు టాటా గ్రూప్ 90 కి పైగా దేశాలలో విస్తరించి వందకు పైగా వ్యాపారాలలో తన ముద్రను వేసి, దేశంలోనే కాదు, ప్రపంచం లోనే అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా నిలబడింది. వ్యాపార సామ్రాజ్యంలో ఒక శిఖరంగా



ఎదగగలిగింది.ప్రతి మధ్య తరగతి వాడికి సొంతంగా ఒక కారు ఉండాలనే ఉద్దేశంతో కేవలం లక్ష రూపాయలకే టాటా నానో కారును మార్కెట్లోకి తెచ్చి పెను సంచలనాన్నే సృష్టించాడు రతన్.. నానో కారు ఓ సంచలనం: టాటా గ్రూప్ భారత దేశానికి ఎన్నో కొత్త కొత్త వ్యాపారాలను పరిచయం చేసింది. నేడు ఎయిర్ ఇండియా గా పిలబడుతున్న విమానయాన సంస్థను మొదట టాటాఎయిర్ లైన్స్ పేరుతో 1868 లో జంషెడ్ జీ టాటా స్థాపించాడు. కాలక్రమంలో అది కాస్త ప్రభుత్వం చేతిలోకి వెళ్ళింది. ఇప్పుడు మళ్లీ టాటా ల చేతికే వచ్చింది. అలాగే భారత దేశంలో మొట్టమొదటి హోటల్ అయిన తాజ్ హోటల్ ను ప్రారంభించింది కూడా టాటాలే. బ్రిటన్ కు చెందిన టేట్లి అనే కంపెనీని టాటా టీ లో కలుపుకొని ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద టీ కంపెనీ గా టాటా టీ ఎదిగింది. అంతే కాదు మనల్ని పాలించిన బ్రిటిషర్లకే ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగాడు రతన్ టాటా. ఎన్నో విదేశీ కంపెనీలను టాటా గ్రూప్ లో కలుపుకొని టాటా ను ఒక మహా సామ్రాజ్యంగా ఎదిగేలా చేసాడు. 1998 లో టాటా ఇండికా కార్లను ప్రవేశ పెట్టారు. అయితే దురదృష్టవశాత్తు ఆ కార్లు మొదటి సంవత్సరంలోనే ఫెయిల్ అవటం తో రతన్ టాటా ఇండికా కార్ల వ్యాపారాన్ని అమ్మేయాలని భావించాడు. ఇందు కోసం అమెరికా లోని ఫోర్డ్ కంపెనీకి తన టీం తో పాటు రతన్ టాటా కూడా వెళ్లారు. అయితే ఫోర్డ్ కంపెనీ చైర్మన్,రతన్ టాటా ను మీకు కార్లు ఎలా తయారు చేయాలో తెలియనప్పుడు కార్ల బిజినెస్ ఎందుకు స్టార్ట్ చేసారు అని అవమానించాడు. ఈ సంఘటనతో ఆ డీల్ మాట్లాడకుండానే వెనుదిరిగి వచ్చేసారు. కొన్ని సంవత్సరాల తరువాత టాటా ఇండికా నష్టాలనుండి లాభాల లోకి రావటం మొదలు పెట్టింది.కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా , అదే సమయంలో ఫోర్డ్ కంపెనీకి చెందిన జాగ్వార్ ,లాండ్రోవర్ కార్లు భారీగా నష్టాల్లోకి వెళ్లిపోయాయి. ఆ సమయం లోనే రతన్ ఆ రెండు కంపెనీలను నేను కొంటాను అని ఫోర్డ్ కంపెనీకి ఆఫర్ చేసాడు రతన్. అప్పుడు ఫోర్డ్ కంపెనీ చైర్మన్ తన టీం తో అమెరికా నుండి ముంబై కు వచ్చాడు. ఆ విధంగా తనను అవమానించిన వారికే గుణపాఠం చెప్పాడు రతన్. నానో కార్ల ఉత్పత్తి కోసం పశ్చిమ బెంగాల్ లో ఏర్పాటు చేసిన ఎ÷-లాంటును అక్కడి రైతులు వ్యతిరేకించడంతో ,ఆ ఎ÷-లాంటు మరొక చోటుకు మార్చటంతో వేల కోట్ల నష్టాన్ని చూడవలసి వచ్చింది. పాకిస్థాన్ ఉగ్రవాదులు 2008 నవంబర్ 26న తాజ్ హోటల్ పై జరిపిన ఉగ్ర దాడిలో వందల మంది అతిథులను, తమ ఉద్యోగస్థులను పోగొట్టుకోవాల్సివచ్చింది. ఈ సంఘటన రతన్ ను మానసికంగా ఎంతో బాధించింది. లక్షల కోట్ల విలువ చేసే కంపెనీలకు అధిపతులైనా టాటా వంశీయులు ఇంతవరకు ఏనాడూ ఫోర్బ్స్ ధనవంతుల జాబితాలో నిలవలేదు. ఎందుకంటే టాటా గ్రూప్ నుండి వచ్చే లాభాలలో 66శాతం టాటా ట్రస్టులకు విరాళంగా ఇవ్వటం జరుగుతుంది. దేశ సామజిక పరిస్థితులు మెరుగు పరచటానికి టాటా ట్రస్టులు ఎంతగానో కృషి చేస్తున్నాయి.తాజ్ ఉగ్ర దాడిలో నష్టపోయిన వారికి అన్ని విధాలా సహాయమందించాడు రతన్. బ్రహ్మచారి గా ఉంటూ నలుగురి బాగు కోసం బతుకుతున్న మహనీయుడు రతన్ టాటా. తన ప్రతిభను మెచ్చి పలు దేశాలలోని యూనివర్సిటీలు తనను గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. అంతే కాదు భారత ప్రభుత్వం పద్మ భూషణ్, పద్మ విభూషణ్ లతో రతన్ ను గౌరవించింది. కోట్లకు అధిపతి అయినా ఏనాడూ కుసుమంత గర్వాన్ని కూడా ప్రదర్శించలేదు రతన్ టాటా. 84ఏళ్ళ వయసులోనూ సామాజిక సేవలో చురుకుగా పాల్గొంటూ కోట్ల మంది భారతీయుల హృదయాలను గెలుచుకున్నాడు రతన్.నేడు రతన్ టాటా అంటే ఒక వ్యక్తి కాదు,ఒక సంస్థ , ఒక బ్రాండ్. వీటన్నిటికీ మించి సృజనాత్మకత , దార్శనికత ఉన్న ఒక గొప్ప మానవతావాది. నేడు 130 కోట్ల మంది భారతీయులు మనసారా సగర్వంగా ఇతడు మా భారతీయుడు అని చెప్పుకునే వారిలో ముందు వరుసలో ఉంటాడు రతన్ టాటా. అతని సాగించిన జీవన ప్రయాణం నేడు మనందరికీ స్ఫూర్తిదాయకం.

# 16వ రోజూ కొనసాగిన సమ్మె

- **ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం**
- **నినాదాలు చేస్తూ వినతిపత్రాల సమర్పణ**
- **పలుచోట్ల అరెస్ట్ చేసి అడ్డుకున్న పోలీసులు**

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

అంగన్వాడీల సమ్మె 16వ రోజుకు చేరడంతో పాటు బుధవారం వారు ఎమమెల్యేల ఇల్ల ముట్టడికి యత్నించారు. మంగళవారం ప్రభుత్వం, అంగన్వాడీల సంఘాలకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరించింది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి చేయాలని మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద అంగన్వాడీ కార్యకర్తల ధర్నా చేపట్టారు. గత 16 రోజులుగా ఆందోళన మరియు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం రాయదుర్గంలో స్థానిక శాసనసభ్యులు ,రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద గంటకు పైగా ధర్నా చేపట్టారు. ముందుగా పట్టణంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం నుండి రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లతో కలిసి ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కనేకల్ రోడ్డు మీదుగా ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం ఎమ్మెల్యే ఇంటి ముందు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఏ కి అందజేసారు .ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం బాల రంగయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల పట్ల అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్యపు ధోరణిపై నాయకులు మాట్లాడారు. కనీసం మీరైనా నోరు విప్పి తమ సమస్యలపై ప్రస్తావించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ఆందోళన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటిని ముట్టడించారు. అక్కడ ఎవరూ లేకపోవడంతో ఇంటి ముందర బైఠాయించి ఆందోళన కార్యక్రమం చేపట్టారు. బాలకృష్ణ నోరు విప్పాలి?.. తమ సమస్యలపై స్పందించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ్పీ, శ్రీనివాసులు, ఈ ఎస్. వెంకటేష్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి లావణ్య లు మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ఎదుర్కొంటున్న




సమస్యలను పరిష్కరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నది తప్ప పరిష్కరించడం లేదన్నారు. అధికార పక్షం ఇలా వ్యవహరిస్తూ ఉంటే ప్రతిపక్షంలో ఉన్న టిడిపి ఆందోళన చేస్తున్న శిబిరాల వద్దకు వచ్చి తాము పార్టీ తరపున పూర్తి మద్దతు ఇస్తున్నామని చెబుతున్నారు. చివరకు ఇక్కడ జరుగుతున్న ఆందోళన కార్యక్రమం గురించి ఎమ్మెల్యే బాలకృష్ణకు తన వ్యక్తిగత కార్యదర్శి ఫోన్ ద్వారా వివరించారు. దీనిపై స్పందించిన బాలకృష్ణ అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనకు తన పూర్తి మద్దతు ఉంటుందని, త్వరలో హిందూపురం వచ్చి ప్రత్యక్షంగా మద్దతు తెలుపుతానన్నారు. ఈ విషయాన్ని పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు సైతం వివరించి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

గుంటూరు జిల్లా పిడుగురాళ్లలో ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆందోళన చేస్తూ అంగనవాడి టీచర్ పడిపోయారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎమ్మెల్యే చినమేరంగిలో పుష్ప శ్రీవాణి ఇంటిని ముట్టడించారు. మా సమస్యలు పరిష్కరించేలా సీఎంకు వివరించాలని కోరిన అంగన్వాడీలు, ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా పాలకొండ డివిజన్ కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం విప్ స్థానిక ఎమ్మెల్సీ విక్రాంత్ బాబు ఇల్లు ముట్టదించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ధావాల రమణారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ హిమప్రభ, జిల్లా కోశాధికారి బి అమరవేణి, సిఐటియు సీనియర్ నాయకులు ఎం తిరుపతిరావు మాట్లాడుతూ పాలకొండ నియోజకవర్గంలో ఎక్కడైతే వలంటీర్లు, మహిళ పోలీసులు మరియు వెలుగు సిబ్బంది మరియు సచివాలయం సిబ్బందితో పాటు ఇతర అధికారులు అంగన్వాడి సెంటర్ తాళాలు పగలగొట్టి తలుపులు తెరిచారో వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల మద్దతుతో పోరాటాన్ని ఉధృతం చేస్తామని రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు ఇల్లు ముట్టడి కార్యక్రమం లో భాగంగా పాలకొండ కేంద్రం కూడా నిర్వహించామని, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి గారితో మాట్లాడి తక్షణమే అంగన్వాడీ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పాలకొండ నియోజకవర్గం గల అన్ని అంగన్వాడి సెంటర్ల నుండి సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ధర్నా అనంతరం ఎమ్మెల్సీ గృహంలో సామూహిక వినతిపత్రం పి రాజశేఖర్ కి అందజేశారు. అనంతరం 11 డిమాండ్ల తో కూడిన వినతపత్రాన్ని అందచేశారు. స్పందించిన డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెంటనే ముఖ్యమంత్రి కి అంగనవాడీలు సమస్యలు పరిష్కారం చేయాలని లేఖ రాసి ఫ్యాక్స్ లో పంపించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఇంటి వద్ద పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. గుంతకల్లులో అంగన్వాడి వర్కర్ల సమ్మె ఉధృతం చేశారు. సిఐటియూ, అంగన్వాడి వర్కర్ల యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి ఇంటిని ముట్టడించేందుకు వెళ్లిన అంగన్వాడి వర్కర్లు,ఇంటికి దూరంగా బారికేడ్లను పెట్టీ అడ్డగించిన పోలీసులు. అక్కడే బైఠాయించి పోలీసులతో నేతల వాగ్వివాదం. ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో ఆయన కుమార్తె మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ నైరుతి రెడ్డి వచ్చి నేతలతో వినతి పత్రాన్ని తీసుకున్నారు. పెనుకొండలో అంగన్వాడీ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే శంకర్ నారాయణ ఇంటి వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించి ఇంటి గేట్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించడం జరిగింది. డిప్యూటీ సీఎం కార్యాలయం ఎదుట దాదాపు గంటన్నర పాటు తమ నిరసన తెలియజేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి ఓబులేసు, అంగన్వాడి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి, అర్బన్ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి అంజనీదేవి, కార్యకర్తలు ఆయాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎండను సైతం లెక్కచేయకుండా రోడ్డుపై బైఠాయించారు. అనకాపల్లి జిల్లా -దేవరాపల్లి మండలం తారువాలో ఉపముఖ్యమంత్రి బూడిముత్యాలు క్యాంపు కార్యాలయం ఎదుట బుధవారం అంగన్వాడీలు పెద్ద ఎత్తున అందోళన చేసి వినతిపత్రం సమర్పించారు. మంత్రి సానుకూలంగా,స్పందించారు,ముఖ్యమంత్రి దృష్టికి అంగన్వాడీలు సమస్యలు తీసుకువెళ్తామని హమి ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడారు, ఈ మేరకు మధ్యాహ్నం వారు ఎమ్మెల్యే ఇంటి వద్దకు భారీ ఎత్తున తరలివచ్చి ఇంటి ముందు బైఠాయించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నినదించారు. దాదాపు గంటపాటు ఈ కార్యక్రమం కొనసాగింది. ఎమ్మెల్యే బయటకు వచ్చి అంగన్వాడీల నుంచి వినతిపత్రం స్వీకరించారు. విజయవాడలో ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి బయలు దేరిన అంగన్వాడీలను అరెస్టు చేసారు. .మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటిని ముట్టడించే సమయంలో సొమ్మసిల్లిన అంగన్‌వాడీ హెల్పర్ మంత్రి వరలక్ష్మీ, హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. రాష్ట్ర మంత్రి బొత్స ఇంటిని ముట్టడించిన అంగన్‌వాడీలు, సిటియు మరియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బారి ర్యాలీ, తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంత్రి బొత్స సత్యనారాయణ ఇంటి ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే బడికొండ అప్పలనాయుడుకి భోగాపురం ప్రాజెక్టు పరిధిలో ఉన్నటువంటి అంగన్వాడీలు సిఐటి ఆధ్వర్యంలోమెమొరాండం ఇవ్వడం జరిగింది. ఇలా అన్ని జిల్లాల్లోనూ ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడించారు.

# 12ననే గుంటూరు కారం రిలీజ్

### కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు.

ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.





## ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా

### దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు.÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఎంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.

## ఈగిల్‌లో కొత్త రవితేజను చూస్తారు

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.




## కొరియన్ నటుడు లీ కున్ అనుమానాస్పద మృతి

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్



ప్రముఖ దక్షిణ కొరియా నటుడు లీ సున్ కున్ 48 బుధవారం ఉదయం సియోల్ లోని ఓ పార్క్ వద్ద పార్క్ చేసి ఉన్న కారులో అనుమానాస్పద స్థితిలో మరణించి ఉండడాన్ని అక్కడి పోలీసులు గుర్తించారు. అయితే లీ సున్ మరణంపై అనుమానాలు వ్యక్తమవుతున్న క్రమంలో అతని ఇంటి వద్ద రాసి పెట్టి ఉంచిన ఓ సూసైడ్ నోట్‌ను గర్తించినట్టు తెలిసింది. 92వ ఆస్కార్ విజేతగా నిలిచిన పారాసైట్ చిత్రంలో పార్క్ డాంగ్ ఇక్ అనే ధనవంతుడి పాత్రలో నటించి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకున్న లీ సున్ కున్ అంతకుముందే థ్రిల్లర్ హెల్ప్‌లెస్ (2012), రొమాంటిక్ కామెడీ జానర్‌లో వచ్చిన ఆల్ అబౌట్ మై వైఫ్ (2012), క్రైమ్ / బ్లాక్ కామెడీగా వచ్చిన ఎ హార్డ్ డే (2014)లో పోషించిన పాత్రలతో కొరియాలో ఓ అగ్ర నటుడిగా ఎదిగారు. 1975 లో జన్మించిన లీ సున్ కున్ చిన్నచిన్న పాత్రలను కూడా పోషిస్తూ వచ్చి హీరోగా మారి తోటి నటి జియోన్ హై జిన్‌ను 2009లో పెళ్లి చేసుకున్నాడు. వారికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇదిలాఉండగా దక్షిణకొరియాలో డ్రగ్స్ కు సంబంధించిన కేసులను అక్కడి ప్రభుత్వం తీవ్ర నేరంగా పరిగణిస్తుంది. ఇక్కడి దేశీయులు బయట దేశాలలో ఉన్నప్పుడు డ్రగ్స్ తీసుకున్నా మళ్లీ తమ దేశానికి వచ్చాక దానిపై సమాధానం ఇచ్చుకోవాలనేంతగా కఠినంగా ఇక్కడి చట్టాలు ఉంటాయి.

ఒకవేళ డ్రగ్స్ తీసుకున్నది నిజమేఅని తేలితే 5 నుంచి 14 సంవత్సరాల వరకు జైలు శిక్ష పడే అవకాశం కూడా ఉంటుంది. ఈ క్రమంలో గత కొన్ని సంవత్సరాలుగా హీరో లీ సున్(ఒ॥ ÷ూబీని-÷ూబీని) డ్రగ్స్ తీసుకుంటున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. పలుమార్లు విచారణలకు సైతం హాజరై టెస్టులు చేయించుకున్నాడు.అయితే గత అక్టోబర్‌లో సియోల్‌లోని ఓ బార్ ఉద్యోగితో కలిసి డ్రగ్స్ తీసుకున్నట్లు మరోమారు ఆరోపణలు రాగా ప్రస్తుతం ఈ కేసు విషయంలో విచారణ ఎదుర్కుంటున్నారు. దీంతో అదే సమయంలో తను నటిస్తున్న నో వే ఔట్ అనే టీవీ సిరీస్ నుంచి తప్పించడం ఆయన కాస్త మనోవేదనకు గురైనట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో లీ భార్య మూడు రోజుల నుంచి లీ సున్ కున్ కనబడడం లేదని,ఇంట్లో ఓ లెటర్ లభించిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఈ కేసును పరిశోధిస్తున్న సమయంలోనే ఓ పార్కు వద్ద ఆగి ఉన్న కారులో ఆయన మృతదేహాన్ని గుర్తించారు. పోలీసుల సమగ్ర విచారణ అనంతరం లీ సున్ కున్ (ఒ॥ ÷ూబీని-÷ూబీని)ని హత్యా లేక ఆత్మహత్యా అనేది తెలుస్తుంది.

# డెవిల్ దర్శకుడిని మార్చేశారు

### ఆవేదనతో లేఖ రాసిన నవీన్ మేడారం

హైదరాబాద్,డిసెంబర్27అక్షరం న్యూస్

బింబిసార లాంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నంద మూరి కల్యాణ్‌రామ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డెవిల్. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్నాడు. డిసెంబర్ 29న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు మొదట నవీన్ మేడారం దర్శకత్వం వహించిన విషయం తెలిసిందే. అనూహ్యంగా అతడి పేరును తీసేసి ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరిస్తున్న అభిషేక్ నామా పేరు దర్శకుడిగా పోస్టర్‌లో ఉంది. ఇక విడుదలకు ఇంకా రెండు రోజులు ఉంది అనగా.. ఈ వివాదంపై తాజాగా నవీన్ మేడారం ఒక ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. డెవిల్ సినిమాకు ప్రాణం పోసేందుకు నేను మూడేళ్లకు పైగా కష్టపడ్డాను. మొదట కాన్సెప్ట్ ఆ తర్వాత స్క్రిప్ట్, కాస్ట్యూమ్స్ ఎంపిక చేసుకోవడం, లొకేషన్స్, సెట్స్ ఇలా ప్రతి అంశంలో నా ప్రమేయం ఉంది. డెవిల్ చిత్రాన్ని మొత్తం నేను 105 రోజుల పాటు వైజాగ్, కరైకుడి, హైదరాబాద్ లాంటి లొకేషన్స్ లో చిత్రీకరించాను. కేవలం చిన్న ప్యాచ్ వర్క్ మాత్రం నేను చేయలేదు. డెవిల్ పూర్తిగా నా క్రియేషన్. నాకు ఇది కేవలం ప్రాజెక్ట్ కాదు, ఇది నా బిడ్డ, ఎవరు ఏమి చెప్పినా, ఇది నవీన్ మేడారం సినిమా. ఇన్ని రోజులపాటు నేను ఓపికతో సైలెంట్ గా ఉన్నాను. నా మౌనాన్ని కొందరు చేతకాని తనంగా భావించారు. ఇప్పుడు చెబుతున్నా డెవిల్ చిత్రం తెరకెక్కించే సమయంలో నేను ఎలాంటి తప్పు చేయలేదు. అహంకారం, దురాశతో తీసుకున్న కొన్ని నిర్ణయాల ఫలితంగానే నేడు ఇలాంటి వివాదం మొదలైంది. ఇటీవల ప్రచురితమవుతోన్న కథనాల్లో చెప్పినట్లు.. సినిమా, లేదా చిత్రబృందానికి సంబంధించిన ఏ వ్యక్తిపైనా నేను చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదు. నేను తీసిన సినిమాకు దర్శకుడిగా నాకు క్రెడిట్ ఇవ్వనందుకు ఎంతో బాధపడుతున్నా. కానీ డెవిల్ చిత్రం వల్ల నాకు వచ్చిన అనుభవం, ప్రతిభ, కాన్ఫిడెన్స్ నాతోనే ఉంటాయి. కళ్యాణ్‌రామ్ సార్ 'డెవిల్' కోసం ఎంతో శ్రమించారు. ఈ సినిమా కోసం నాకు అండగా నిలిచిన కళ్యాణ్‌రామ్ సార్‌కి, ప్రతి ఒక్కరికి పేరుపేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు. 'డెవిల్' బ్లాక్ బస్టర్ అవుతుందనే నమ్మకం నాకు ఉంది, డిసెంబర్ 29, 2023న అందరూ థియేటర్లలో సినిమాను చూడాలని కోరుతున్నాను. ప్రస్తుతం నా ఫోకస్ అంతా నా కెరీర్ పైనే ఉంటుంది. నేను కొత్త సినిమాకు సంతకం చేశాను. త్వరలో వివరాలను ప్రకటిస్తాను. ధన్యవాదాలు అంటూ నవీన్ మేడారం రాసుకోచ్చాడు.






# మాంసాహారంలో మాయాజాలం...

**-అనారోగ్యంతో ఉన్న గొర్రెలు మేకలతో వ్యాపారం**

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 27 అక్షరం న్యూస్:** మాంసాహారం ఎంతో ఇష్టంగా భుజిం చే మాంసాహారులకు కొం దరు వ్యాపారులు మాంసం విక్రయంతో మహామాయను చూపిస్తున్నారు. అనారోగ్యంతో ఉన్న గొర్రెలు, పొటేళ్లు, కోళ్లను మార్కెట్‌లోకి తీసుకువచ్చి వాటిని యథేచ్ఛగా రహదారిపైనే విక్రయాలు చేస్తున్నారు. నగరంలో బహిరంగంగా మాంసం విక్రయాలు జరుగుతున్నా తనిఖీలు చేయాల్సిన అధికారులు పర్యవేక్షించడం లేదు. ప్రస్తుతం వీటి మాంసం విక్రయాకు మంచి డిమాండ్ ఉండటం, అనారోగ్యం ఉన్న వాటి మాంసం తక్కువకు కొనుగోలు చేసి వాటిని వినియోగదారులకు ఎక్కు వ ధరకు విక్రయిస్తున్న వ్యాపారులు భారీగానే లాభాలను ఆర్జిస్తున్నారు. నగరంలో ప్రధాన రహదారులుపైనే యథేచ్ఛగా మాంసం విక్రయాలు జో రుగానే సాగుతున్నాయి. ముఖ్యంగా ఆదివారం మాంసం విక్రయాలు అధికంగా ఉండటంతో వ్యాపారులు నాణ్యత లేని మాంసాన్ని విక్కయిస్తున్నారని జనాలు ఆపోతున్నారు... రహదారిపైనే మాంసం విక్రయాలు చేస్తుండటంతో దుమ్ము ధూళితో మాంసాన్ని విక్రయిస్తున్నారు. మరికొందరు వ్యాపారులు రోగాలు బారిన పడిన గొర్రెలను కబేళాకు పంపి సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్న వీరిని కట్టడి చే యడంలో మాత్రం అధికారులు నిర్ల క్ష్యం ప్రదర్శిస్తున్నారు. మాంసం విక్రయించే ముందు పంచాయతీ అధికారుల అనుమతి తప్పని సరి గా తీసుకుని మాత్రమే విక్రయాలు చే యాలి. కాని వాటిని ఖాతరు చేయని వ్యాపారులు రహదారులపై బహిరంగంగానే విక్రయాలను నిర్వహిస్తున్నా రు. మాంసం కోసం విక్రయించే జంతువుల ఆరోగ్య స్థితి గతులపై పశు వైద్యుల పర్యవేక్షించాల్సిన అవసరం ఉ న్నప్పటికీ వాటిని పట్టించుకునే స్థితి లో వ్యాపారులు లేరు. నాణ్యత లేని పొట్టేళ్ల మాంసం కిలో రూ.600కు పైనే అమ్మకాలు చేస్తున్న వ్యాపారులు చికెన్ కూడా కిలో రూ.230 పైనే అమ్మకాలు చేస్తున్నారు. వ్యాధులు సోకి అవసాన దశలో ఉన్న గొర్రెలు, మేకలు, పొ ట్టేళ్లను దళారులు నగరంలోని కొంద రు మటన్ వ్యాపారులకు చౌకగా అ మ్ముతున్నారు. వీరు వాటి తోలు తీసి ఐ స్ బాక్సుల్లో భద్రపరిచి ఆదివారం, మిగతా రోజుల్లో మంచి వాటితో కలిపి అ మ్మేస్తున్నారు. మరి కొందరు వ్యాపారు లు గొర్రెలను కోసి వాటికి పొట్టేళ్ల వృషణాలను అమర్చి పోట్టేళ్ల మాంసం అంటూ అమ్మకాలు చేస్తున్నారు. గొర్రె మాంసాన్ని కొందరు వ్యాపారులు నగరంలోని పలు హోటళ్లకు కిలో రూ.



250లకే అమ్ముతున్నారు. తక్కువ ధర కు వస్తున్న వీటిని కొనుగోలు చేస్తున్న హోటల్స్ వాటిని మటన్ కర్రీ, మటన్ బిర్యానీలతో పాటు పలు వంటలకు వినియోగిస్తున్నారు. మటన్ విక్రయాల్లో మాయ చేస్తున్న వ్యాపారులు ఇటు చికెన్ విక్రయాల్లో కూడా వారి వినూత్న పంథాను కొనసాగిస్తున్నారు. నాటి కోడి అంటూ లేయర్ కోళ్లను అమ్మకాలు చేస్తున్నారు. చికెన్ కిలో రూ.240 కాగా అదే నాటు కోడి మాంసం కిలో రూ.500 వరకు పలుకుతుండటంతో వ్యాపారులు ఇలా మా యాజాలం ప్రదర్శిస్తున్నారు. గుడ్లు పె ట్టే లేయర్ కోళ్లను శుభ్రం చేసి నాటు కోడి కింద విక్రయస్తున్నారు. మాంసం విక్రయాల్లో వ్యాపారులు నూతన పంథాను అనుసరిస్తున్నారు. నాసిరకం, అనారోగ్యం బారిన పడిన పొట్టేళ్లు, మేకపోతుల మాంసాన్ని విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మాంసం విక్రమలపై దృష్టి సారించి అవసరామగు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆది...!





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ - 27 (అక్షరం న్యూస్):** మూడు రోజులుగా కొనసాగుతున్న శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలలో భాగంగా బోయినిపల్లి మండలం వరదవెల్లి శ్రీ దత్తాత్రేయ జయంతి నేటికి చివరి రోజు కావడంతో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయాన్ని బుధవారం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికీ ఆలయ పూజారులు, స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు..!!

# వేములవాడలో నత్త నడకన కొనసాగుతున్న డ్రైనేజీ నిర్మాణాలు...

**- తీవ్ర దుర్గంధంతో దోమలతో రోగాల బారిన పడుతున్న షాప్ యజమానులు**
**- రెండు నెలలు గడుస్తున్న పూర్తికాని డ్రైనేజీ నిర్మాణ పనులు**
**- డ్రైనేజీ పైకప్పు వేయడానికి పరాటా చెక్కలకు పైసల వసూలు**
**- అదనంగా ఆటో చార్జీలతో సహా పైసలు వసూలు**
**- వ్యాపారులను ముప్పు తిప్పలు పెట్టుకున్న కాంట్రాక్టర్లు**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, డిసెంబర్ – 27 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోనీ కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి బస్టాండ్ వరకు రోడ్డు లో నూతనంగా నిర్మించిన డ్రైనేజీ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి. డ్రైనేజీ నిర్మాణం పూర్తయిన పైకప్పులు వేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ, దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న షాప్ యజమానులు. సదరు కాంట్రాక్టర్ డ్రైనేజీ పైకప్పు వేయడానికి పరాటా చెక్కలు వేయాలని ఆ చెక్కలు షాప్ యజమానులు కొనుగోలు చేసుకోవాలంటూ ఒక్కొక్కరి వద్ద 1500, 1600 రూ. అదనంగా ఆటో చార్జీలతో సహా వసూలు. ఆర్ అండ్ బి అధికారులు, సదర్ కాంట్రాక్టర్ చెత్త చెదారులు తీయకుండానే పైకప్పు వేయడంపై మున్సిపల్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ డ్రైనేజీ పైకప్పు వేయడానికి వేసిన సామాగ్రిని మున్సిపల్ అధికారులు మునిసిపల్ వాహనంలో మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. డబ్బులు ఇస్తేనే ఇప్పుడు పైకప్పు.. ఇవ్వనివారు మేము వేసే వరకు ఆగాల్సిందేనని కాంట్రాక్టర్ మాటలు..



డబ్బులు ఇవ్వకపోతే ఇలా..



డబ్బులు ఇస్తే ఇలా..

# నిరుపేద కుటుంబంకు పుస్తె మట్టెలు అందించిన ఎంపీపీ జనగామ శరత్ రావు

**రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/డిసెంబర్-27(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ముక్కలక్ష్మి దేవయ్య ల కూతురు సంధ్య వివాహం బుధవారం జరిగిన నేపథ్యంలో ముస్తాబాద్ ఎంపీపీ జనగామ శరత్ రావు పుస్తె మట్టెలు పంపియడంతో.వాటిని వారు నివసిస్తున్న డబుల్ బెడ్ రూమ్ కేసీఆర్ కాలనిలో వారి ఇంటికి పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు ముస్తాబాద్ ఎంపీటీసీ కంచం మంజుల,7వ వార్డు సభ్యురాలు బద్దీపడిగె నవీన బీ ఆర్ ఎస్ సోషల్ మీడియా బద్దిపడిగ నందు ల చేతుల మీదుగా అందచేసారు. ఎంపీపీ జనగామ శరత్ రావు మంచి మనసుకు వధువు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు బడుగు బలహీన వర్గాల వారికి బీఆర్ ఎస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎంపీపీ శరత్ రావు తెలిపారు. మానవత్వం చాటుకున్న ఎంపీపీ కి డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.



## మృతుని కుటుంబాన్నీ పరామర్శించిన కేటీఆర్

- ఆర్థిక సాయం అందచేత



**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-27(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం లో ఇటీవల కరెంట్ షాకు తో మృతి చెందిన జంగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులను సిరిసిల్ల ఎం ఎల్ ఏ కేటీఆర్ పరామర్శించారు వారి కుటుంబానికి అండగా ఉంటాను అని, ఆ కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రెండు లక్షల రూపాయల చెక్కును కేటీఆర్ వ్యక్తిగతం గా అందచేశారు. మృతు ని తండ్రి జంగా నాంపల్లి మొదటి నుండి బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యుడు.

## ఎన్ టి పి సి లో ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ



**.జ్యోతి నగర్ డిసెంబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్ టి పి సి పర్మనెంట్ టౌన్షిప్ లో గల పరిహార దేవాలయంలో బుధవారం అయ్యప్ప స్వామి పడిపూజను మాలాదరణ భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బుధవారం అయ్యప్ప స్వామికి ఆలయ పూజారి బ్రహ్మశ్రీ రాంపల్లి వామన శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక అలంకరణ జరిపి గణపతి హోమం నిర్వహించారు మధ్యాహ్నం పడిపూజను వైభవంగా చేపట్టారు ఈ కార్యక్రమానికి ఎన్టీపీసీ సి జి ఎం కేదారి రంజన్ పాండు హెచ్ ఆర్ కే జి ఎం బీజయ్ కుమార్ సిక్ దర్ తోపాటు అయ్యప్ప స్వామి భక్తులు జనగామ తిరుపతి హరి సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.పడిపూజ సందర్భంగా అన్న ప్రసాదం నిర్వహించారు .

## ఎన్ టి పి సి ని సందర్శించిన సిఐఎస్ఎఫ్ఐజి



**జ్యోతి నగర్ డిసెంబర్28 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సిఐఎస్ఎఫ్) సౌత్ జోన్ ఐ జి శ్రావణ్ బుధవారం రోజున రామగుండం ఎన్టిపిసిని సందర్శించారు, రామగుండం ఎన్టిపిసి ప్రాజెక్టులో సిఐఎస్ఎఫ్ సిబ్బంది చేపడుతున్న భద్రతా చర్యలను పరిశీలించారు ఈ సందర్భంగా ఎన్టిపిసి ప్రాజెక్టు పరిధిలో తీసుకోవాల్సిన మరిన్ని భద్రత చర్యలను స్థానిక అధికారులకు సూచించారు దేశంలోని అతిపెద్ద విద్యుత్ ప్రాజెక్టులలో ఒకటైన ఎన్ టి పి సి రామగుండం కు పటిష్టమంతమైన భద్రత నిరంతరం కొనసాగించాలని సూచించారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ కమాండెంట్ ముఖేష్ కుమార్ సింగ్ అసిస్టెంట్ కమాండెంట్ నైనిష్ కుమార్ సింగ్,అలో కుమార్ సింగ్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ఎన్టిపిసి ప్లాంట్ తో పాటు సిఐఎస్ఎఫ్ బ్యారక్స్ సందర్శించారు.

## జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షుడుగా సుర దేవరాజు



**రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్-27(అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులుగా సుర దేవరాజును నియమిస్తూ ఉత్తర్వులను జాతీయ సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం అందచేసారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు దేవరాజు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చెంతవరకు కృషి చేస్తానని, వడ్డెర్ల సమస్యపై ఎప్పటికప్పుడు స్పందిస్తానని అన్నారు.తన నియమాకానికి సహకరించిన జిల్లా వడ్డెర కుల బంధువులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేశారు. సమస్యలపై స్పందిస్తానని మన సమస్యలపై పోరాటం చేస్తానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దండగుల తిరుపతి ,జిల్లా నాయకులు ధారంగుల ఎల్లయ్య, సల్లంగుల బాలకృష్ణ, వేముల రాములు ఇల్లంతకుంట మండల అధ్యక్షులు వలెపు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా పాలనపై అధికారులకు అవగాహన సమావేశం

**ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):** ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన పై అవగాహనా సమావేశం తహసిల్దార్ బి యాకన్న తో పాటు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ బి యాకన్న మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామాలలో ప్రభుత్వం ప్రవేశప

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జఫర్ గడ్, డిసెంబర్27, అక్షరంన్యూస్ :** జనగామ జిల్లా జఫర్ గడ్ మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం, కృతజ్ఞత సభలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడుతూ.. గ్రామాల వారిగా ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు అందరం కలసికట్టుగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా నాయకులు అన్నం బ్రహ్మ రెడ్డి,పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లెపాటి జయపాల్ రెడ్డి,ఎంపీపీ సుదర్శన్, జడ్పిటిసి ఇల్లందుల బేబీ శ్రీనివాస్, ఎంపీటీసీలు, సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమము

-ఎంపీపీ కందగట్లకళావతినరహరి.



**వరంగల్ జిల్లా /సంగెం /డిసెంబర్ 27/అక్షరం న్యూస్:** మండల స్థాయిలో జరిగిన ప్రజా పాలన సన్నాహక కార్యక్రమం ఎంపిపి కందకట్ల కళావతి నరహరి అధ్యక్షతన రైతు వేదికలోజరిగింది. ఎంపిపి కళావతి మాట్లాడుతూ 28-డిసెంబర్-2023 నుండి 06-జనవరి-2024 వరకు అన్ని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిచటం జరిగుతుంది,కావున గ్రామ సర్పంచులు షెడ్యూల్ వారిగా ముందు రోజు ప్రజా పాలనపై టామ్ టామ్ చేయించి గ్రామ పంచాయితీ ఆవరణలో వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి కుటుంబానికి దరఖాస్తు ఫారం అందించి,అభయహస్తం గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి మరియు చేయూత పథకాలకు ఒకే దరఖాస్తు ఫారం నింపి ఆధార్ కార్డు మరియు రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జాతచేసిన దరకాస్తులను తీసుకొని రశీదు దరఖాస్తు దారులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సుదర్శన్ రెడ్డి ,మండలస్పెయల్ ఆఫీసర్ రవీందర్ ,ఎంపిడిఓ రవీందర్,తాసిల్దార్ రాజ్ కుమార్, ఎంపిఓ కొమురయ్య, ఏవో యాకయ్య వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, వి ఓ ఏ లు పంచాయితీ కార్యదర్శులు ఆశా కార్యకర్తల, అంగన్ వాడి టీచర్లు, కరొబార్లు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం అన్వేషించాలి

- సమస్యలు లేని మున్సిపాలిటీని నిర్మించుకుందాం
- మౌలిక వసతుల కల్పనకు కౌన్సిల్ ప్రాధాన్యత ఇవ్వాలి
- కొత్తగూడెం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే :కూనంనేని సాంబశివరావు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /డిసెంబర్.27/ అక్షరం టౌన్ న్యూస్ :** సమస్యలు లేని మున్సిపాలిటీగా కొత్తగూడెం పట్టణాన్ని నిర్మించుకుందామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రధానంగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యకు శ్వాశ్వత పరిస్కారం అన్వేషించాలి సూచించారు. ప్రజల మౌలిక అవసరాలైన త్రాగునీరు, అంతర్గత రోడ్లు, పారిశుద్ద్యం, వీధి దీపాల వంటి సమస్యల పరిష్కారం కోసం పాలకవర్గం తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లు నీటి పథకాలు ఏర్పాటుకోసం నిధులు రాబట్టేందుకు కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రతి పేదవాడి దరి చేరే వేదంగా చొరవ చూపాలని, పథకాల అమలులో పైరవీలకు తావులేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రజలకు అందించాలని అన్నారు. వార్డుల్లో, బస్తీల్లో నిర్వహించే ప్రజాపాలన గ్రామ, వార్డు సభలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి ప్రజలందరూ పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో స్థానిక సంస్థల ఇంచార్జి అర్జున్, మున్సిపల్ కమిషనర్ రఘు, ఎమ్మార్వో పుల్లయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనానికి సీసీ రోడ్డుకు శంకుస్థాపన





**చేసిన ఎమ్మెల్యే ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 27 (అక్షరం న్యూస్) :** మండలంలోని పిట్టల ఎల్లయ్య పల్లి గ్రామంలో బుధవారం దాదాపు ఎన్నారై ఈజీఎస్ 20 లక్షల నిధులతో నూతన గ్రామపంచాయతీ భవనానికి అదేవిధంగా ఎస్ డి ఎఫ్ దాదాపు పదిలక్షల నిధులతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు .

# సానుకూల దృక్పథంతో పనిచేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

- **డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణ**
- **ప్రజలకు అసౌకర్యం కల్గకుండా ప్రజాపాలన సదస్సులు నిర్వహించాలి**
- **ప్రజా పాలన కార్యక్రమంలో అధికారుల ది ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైంది**
- **ప్రజాపాలన గ్రామ,వార్డు సదస్సుల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



సిరిసిల్ల 27, డిసెంబర్ 2023(అక్షరం న్యూస్)
సానుకూల దృక్పథంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హల్ లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు , శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సదస్సుల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.

రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడు తూ, శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో 6 గ్యారెంటీల అమలు ప్రారంభిస్తామని, అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేం దుకు, రాష్ట్రంలోని కుటుంబాల స్థితి గతులు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి అన్నారు.

డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు.

మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు.

ప్రతి గ్రామానికి దరఖాస్తులు ఒకరోజు ముందుగానే వస్తాయని, గ్రామ ప్రజలకు ముందుగానే దరఖాస్తులు అందించాలని, దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలోని నిరక్షరాస్యు లకు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు దరఖాస్తు నింపడంలో సహకరించేలా చూడాలని అన్నారు.

గ్రామంలో నిర్వహించే ప్రజాపాలనసదస్సు ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తు సమర్పించే అవకాశం ఉందని, దీని మేరకుసంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు మార్గదర్శకాలు జారీ చేయాలని మంత్రి ఉన్నతాధికారులకు ఆదేశించారు.

ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరించే సమయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు జత చేయాలని, రేషన్ కార్డు లేకపోయినా దరఖాస్తులు స్వీకరించాలని ప్రస్తుతం సేకరించిన దరఖాస్తుల పరిశీలించి, నూతన రేషన్ కార్డుల జారీ పై భవిష్యత్తు లో నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడు తూ పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని, మార్పు కావాలని ఆకాంక్షించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగుల సైతం అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రజలు ఆకర్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేదవాడి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారు లు కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

రాష్ట్ర రవాణా, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన 2 రోజులలో రెండు గ్యారెంటీలను అమలు చేశామని ,

ప్రజలకు ఇచ్చిన హామీమేరకు 6 గ్యారంటీ లను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని, అర్హులందరికీ పథకాలు వర్తింపచేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు.

ప్రజా పాలన కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం : జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

సమావేశంలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ, ప్రజాపాలన కార్యక్రమా లకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజా పాలన కార్యక్రమం నిర్వ హణపై ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించామని, దరఖాస్తుదారుడు ముందస్తుగానే దరఖాస్తు నింపి ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే విధంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించే కేంద్రాల వద్ద ప్రతి వంద కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని, నిరక్షరా స్యుల సహాయార్థం అంగన్వాడి టీచర్లను ఆశ కార్యకర్తలను ఏర్పాటు చేశామని, వృద్ధులకు మహిళలకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేశామని, వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రత్యేక రిజిస్టర్ లో నమోదు చేసే విధంగా చర్యలు తీసుకున్నామని, ప్రభుత్వ యంత్రాంగానికి అవసరమైన శిక్షణ అందించమని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో జిల్లా నుండి అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్, పూజారి గౌతమి,అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్ , జిల్లా పరిధిలోని తహసిల్దార్లు ఎంపీడీవోలు మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేరుస్తుంది







- మంత్రి పొన్నం ప్రభాకర్

**సిరిసిల్ల 27, డిసెంబర్ 2023(అక్షరం న్యూస్):** శ్రీ దత్తాత్రేయ స్వామి ఆశీస్సులతో ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం శ్రీ దత్తాత్రేయ స్వామిజయంతి ఉత్సవాలలో భాగంగా వరదవెల్లి శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంకు చేరుకుని స్వామి వారికి మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే లు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ లు పూజలు నిర్వహిం చారు. ఆలయ పూజారులు స్వామీ ఆశీస్సులు, ప్రసాదాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ లకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తమ ప్రభుత్వం పై స్వామి వారి ఆశీస్సులు ఉండాలన్నారు. భవిష్యత్తులో శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయాన్ని గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. స్వామి వారికి నిత్యపూజలు, పూజారులు, భక్తులు దర్శనం చేసుకునేలా ప్రతి రోజు బోట్ సౌకర్యం కల్పిస్తామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో గుట్టను ఆధ్యాత్మిక క్షేత్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. భక్తులు, ప్రజలు కోరిన విధంగా నిత్యపూజలు, దీప దూప నైవేద్యాలు జరిగేలా బోట్ ఫెసిలిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు.

# ప్రజాపాలనకు కాంగ్రెస్ శ్రేణులు సహకరించాలి

- నేటి నుంచి గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్



**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):** నేటి నుండి గ్రామాల్లో ప్రారంభం కానున్న "ప్రజా పాలన" కార్యక్రమంలో ప్రజలు దరఖాస్తులు సమర్పించడంలో కాంగ్రెస్ నాయకులు వారికి సహకరించాలని భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల నుండి మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, పథకాల కోసం దరఖాస్తుల స్వీకరణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని బొల్లోనిపల్లి, రాంనగర్, గొల్లపల్లి, చంటయ్యపల్లి గ్రామాలలో గ్రామసభలు జరగనుండగా దరఖాస్తు ఫారాలు అధికారులు ప్రజలకు అందజేస్తారు. ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డులు జిరాక్స్ పత్రాలు జతచేసి దరఖాస్తులతో పాటు అధికారులకు అందించాలని సూచించారు. ప్రజాపాలన కార్యక్రమంలో మండలంలోని కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రజలు ఆందోళన చెందకుండా అధికారులకు, ప్రజలకు సహకరించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయ మాజీ చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, ఎంపిటిసి గోపి శర్మ, నాయకులు ఒత్తుల సంపత్, శ్రీరామోజు సమ్మయ్య, మాడుగుల గోపి, తాళ్లపల్లి సదానందం, బొల్లంపల్లి కాంతారావు, సాతూరి జేమ్స్, రాజ్ కుమార్, శివ, గొల్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనను విజయవంతం చేయాలి

- అడిషనల్ కలెక్టర్ పింకేష్ లలిత్ కుమార్



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) డిసెంబర్ 27:** మండలంలోని ఆయా గ్రామాల్లో నేడు (గురువారం) నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ పింకేష్ లలితకుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతువేది కలో బుధవారం ప్రజాపాలన పై పంచాయితి కార్యదర్శులు, అంగన్వాడీ టిచర్స్, మండలలేవల్ ఆఫీసర్స్, సర్పంచ్లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లకు అవగహనకల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 28 నుం డి జనవరి 6వరకు నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమానికి అధికారులు తప్పకుండా హాజరు కావాలని ఆయన సూచించారు. గ్రామ పంచాయితిల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మి,, రైతుబరోసా, గృహా జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల అమలు కోసం దరఖాస్తులను స్వీకరించాలని ఆదేశించారు. 38 గ్రామ పంచాయితిల్లో 18802 కుటుంభాలకు గాను 180 కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల వరలక్ష్మి, ఎంపీడీఓ ఆసీం, తహాసీల్దార్ యుగేంధర్, స్పెషల్ ఆఫీసర్ రాజేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి మధ్యే పోటీ

- ఏఐటీయూసీని ఆదరించిన కార్మికులకు అభినందనలు
- టీబీజీకేఎస్ యాజమాన్య సంఘంగంగానే పని చేసిందని ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ డిసెంబర్.27/ అక్షరం టౌన్ న్యూస్: సింగరేణి సంస్థ గుర్తింపు సంఘ ఎన్నికల్లో ఏఐటీయూసీని ఆదరించిన కార్మికవర్గానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా అభినందనలు తెలిపారు. కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాలో పోలింగ్ బూతులు సందర్శించి ఎన్నికల ప్రక్రియను వారు పర్యవేక్షించి అనంతరం వారు మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ, ఐఎన్టియుసి మధ్యే పోటీ ఉంటుందని అన్నారు. గతంలో గుర్తింపు సంఘంగా పనిచేసిన టీబీజీకేఎస్ యాజమాన్య సంఘంగానే పని చేసిందని, కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టిందని, అందుకే టిజిబికెఎస్ కనీసం పోటీ ఇవ్వలేక పోయిందని అన్నారు. సర్కారు సంఘాలతో ఎలాంటి ప్రయోజనం ఉండదని కార్మికులు గుర్తించి ఏఐటీయూసీ వైపు మొగ్గుచూపారని అన్నారు. ఈ ఎన్నికల్లో సర్కారు సంఘం కార్మికులను అన్నివిధాలుగా ప్రలోభాలకు గురిచేసిందని, అయినప్పటికీ కార్మికులకు సేవచేసే ఏఐటీయూసీని ఆదరించారని పేర్కొన్నారు. ఎన్నికల్లో పనిచేసిన ఏఐటీయూసీ, సిపిఐ, ప్రజాసంఘాల శ్రేణులకు వారు అభినందనలు తెలిపారు.



# మానవతా దృక్పథంతో పనిచేసి ఆదర్శవంతమైన మార్పును తీసుకొద్దాం...




- పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిపారుదల,స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క

**మంచిర్యాల బ్యూరో,డిసెంబరు27, (అక్షరం న్యూస్):** ప్రజా ప్రతినిధులు,అధికార యంత్రాంగం సమన్వయంతో,మానవతా దృక్పథంతో బాధ్యతాయుతంగా పని చేసి రాష్ట్రంలో ఒక ఆదర్శవంతమైన మార్పును తీసుకురావాలని రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటిపారుదల,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు.ఆ క్రమంలో చూస్తే..ఆదిలాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి హాజరై మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్లు,పోలీసు శాఖ ఉన్నతాధికారులు,జిల్లా పరిషత్ చైర్మన్లు,నియోజకవర్గాల శాసనసభ్యులు,అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ 6 గ్యారెంటీల అమలు,ప్రజా పాలనపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ..ప్రజల సంక్షేమం,అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించి విజయవంతం చేసే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి జరిగే విధంగా క్షేత్ర,మండల,జిల్లా స్థాయి అధికారులు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని తెలిపారు.ప్రజల జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని వివరించారు.ఈ నెల 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బాలికలు,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యాన్ని లాంచనంగా ప్రారంభించడంతో పాటు 5 లక్షల రూపాయలు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని తెలిపారు.ఆ తరుణంలో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6, 2024 వరకు మహాలక్ష్మి,రైతు భరోసా,గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు,చేయూత పథకాలకు సంబంధించి గ్రామపంచాయతీలు,మున్సిపాలిటీలలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని,దానికిగాను పూర్తిస్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ప్రజల స్థితిగతులకు అనుగుణంగా సర్వతోముఖాభివృద్ధి కొరకు కృషి చేయాలని,ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం మనం చేసే కృషితో ప్రజల గుండెల్లో ఉండిపోతామన్నారు.ఆ గిరిజనుల సంక్షేమం కోసం విశేష కృషి చేసిన హేమన్ డ్రాఫ్ వర్ధంతి వేడుకలను జనవరి11వ తేదీన అధికారికంగా నిర్వహించడం జరుగుతుందని,ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గిరిజనుల సంక్షేమం,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేయాలని,ఉద్యోగాలు,అత్యున్నత పదవులలో ముందంజలో ఉండే విధంగా గిరిజనులను ప్రోత్సహించాఅన్నారు.గిరిజన ప్రాంతాలలో పోషక విలువలు కలిగిన ఆహారం,గూడు అందరికీ వర్తించే విధంగా క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని,జవాబుదారీతనంతో వ్యవహరించాలని స్పష్టం చేశారు.అంతరాయం లేకుండా జిల్లాలలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయడంతో పాటు విద్య,వైద్యం,సంక్షేమం,రహదారుల అనుసంధానం అలాంటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేందుకు ఆలోచనతో ఆదర్శవంతమైన ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు,ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని కోరారు.అనంతరం ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారంటీలకు సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర నుండి వలసలను నియంత్రించడం,ప్రభుత్వ పథకాలను దుర్వినియోగంకాకుండా అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు పర్యవేక్షణ కొరకు ప్రత్యేక అధికారిని నియమించడం జరుగుతుందని తెలిపారు.అటుపిమ్మట మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్ మాట్లాడుతూ..ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని మంచిర్యాల జిల్లాలో 311 గ్రామపంచాయతీలు,7 పురపాలక సంఘాలు ఉన్నాయని,ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న దరఖాస్తుల స్వీకరణ 1 వేయి 702 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని మంచిర్యాల,చెన్నూరు,బెల్లంపల్లి నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను నియమించి సమావేశాలు నిర్వహించడం జరిగిందని,దరఖాస్తు ఫారాల పంపిణీ,దరఖాస్తు చేయు విధానంపై విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగిందని తెలిపారు.అన్ని స్థాయిలలో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఆ కార్యక్రమంలో ఆదిలాబాద్,ఆసిఫాబాద్ జిల్లాల అదనపు కలెక్టర్లు ఖుష్బూ గుప్తా,దీపక్ తివారి,సబావత్ మోతిలాల్,ఆదిలాబాద్,ఆసిఫాబాద్,నిర్మల్ జిల్లాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్లు జనార్ధన్ రాథోడ్, కృష్ణారావు,కె విజయలక్ష్మి,ఖానాపూర్,ఆసిఫాబాద్,బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనసభ్యులు బొజ్జు పటేల్,కోవ లక్ష్మి, గడ్డం వినోద్,ప్రత్యేక అధికారులు,తహసిల్దార్లు,సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి (ప్రజా పాలన) "అభయహస్తం" దరఖాస్తుల స్వీకరణ

- ఒక్కో కుటుంబానికి ఒక్కో దరఖాస్తు..
- అన్ని పథకాలకు ఒకే అప్లికేషన్

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/డిసెంబర్-27(అక్షరం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల అమలుకు అధికారులను సమాయత్తం చేస్తోంది. ఈ మేరకు దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రత్యేక అధికారులను నియమించింది. 'ఒక కుటుంబానికి-ఒక దరఖాస్తు' పేరుతో ఇంటి వద్దకే ప్రభుత్వం దరఖాస్తులను పంపిస్తోంది. 'ప్రజా పాలన' పేరుతో నేటి

నుండి తేదీ 28 నుంచి జనవరి 6 వరకు ఆరు గ్యారంటీలను ఫోకస్ చేస్తూ పకడ్బందీగా దరఖాస్తులను స్వీకరించాలని నిర్ణయించి అధికారులకు ఆదేశాలను జారీ చేయడంతో రేషన్‌కార్డు కలిగిన పేద కుటుంబాలకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నారు. స్థానిక సిబ్బంది, ఆర్పీలు, అంగన్‌వాడీ సిబ్బందితో పంపినీ చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. ఎనిమిది రోజుల పాటు జరిగే ప్రజాపాలన వార్డు, గ్రామసభల జరిగే ప్రాంతానికి దరఖాస్తులు ఒక రోజు ముందే పంపిణీ చేశారు. మరుసటి రోజు ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు సిబ్బంది దరఖాస్తులను స్వీకరిస్తారు. అక్కడికక్కడే రసీదును అందజేస్తారు. అదేవిధంగా మహిళలు, వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. దరఖాస్తుతో పాటు తెల్లరేషన్ కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్‌లను జత చేసి కౌంటర్లలో అందజేయాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మఇళ్లు, చేయూత, యువ వికాసం పథకాలకు దరఖాస్తులను స్వీకరించనున్నారు

**ప్రజా పాలన దరఖాస్తు ఫారం ఇలా ఉంటుంది..**

తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తు పేరుతో అప్లికేషన్ ఫారం నుంచి సిద్ధం చేసింది సర్కారు. అయితే.. ఒక్కో పథకానికి ఒక్కో అప్లికేషన్ పెట్టుకోవాల్సిన అవసరం లేకుండా.. అన్నింటికీ ఒకే దరఖాస్తు పెట్టుకునేలా సిద్ధం చేసింది. మొదట కుటుంబ వివరాలను నింపాల్సి ఉంటుంది. ఈ కుటుంబ వివరాలలో.. కుటుంబ యజమాని పేరుతో మొదలై.. పుట్టిన తేదీ, ఆధార్ కార్డు నెంబర్, రేషన్ కార్డు నెంబర్, మొబైల్ నెంబర్, వృత్తి, కులంతో పాటు కుటుంబ సభ్యుల వివరాలు కూడా నింపాల్సి ఉంటుంది. ఆ తర్వాత.. వరుసగా మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది. ఏ పథకానికి దరఖాస్తు చేయాలనుకుంటే.. ఆ పథకం కింద అడిగిన వివరాలను అందులో నమోదు చేయాల్సి ఉంటుంది.

1)మహాలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయం పొందేందుకు అందుకు సంబంధించిన గడిలో టిక్ మార్కు పెట్టాల్సి ఉంటుంది.


అభయహస్తం

ప్రజా పాలన

28.12.2023 - 06.01.2024

ప్రజా పాలన దరఖాస్తు

కుటుంబ వివరాలు

దరఖాస్తుదారు వివరాలు:

దరఖాస్తు సంఖ్య:

1. దరఖాస్తుదారు (ఇంటి యజమాని) పేరు:
2. స్త్రీ పురుషుడు ఇతరులు
3. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఇతరులు
4. పుట్టిన తేదీ:
5. ఆధార్ నంబరు:

2) రూ.500 సబ్సీడీ గ్యాస్ సిలిండర్ పొందాలనుకునే వాళ్లు గ్యాస్ కనెక్షన్ నెంబర్, ఏజన్సీ పేరు, సంవత్సరానికి వినియోగిస్తున్న సిలిండర్ల సంఖ్య నమోదు చేయాల్సి ఉంటుంది

3) రైతు భరోసా కోసం.. లబ్ది పొందే వ్యక్తి రైతా, కౌలు రైతా అని టిక్ చేసి.. పట్టాదారు పాసు పుస్తకం నెంబర్, సాగు చేస్తున్న భూమి ఏకరాలను పేర్కొనాలి. ఒకవేళ రైతు కూలీ అయితే.. ఉపాధి హామీ కార్డు నెంబర్ నమోదు చేయాలి.

4) ఇందిరమ్మ ఇండ్లు పొందాలనుకునే వాళ్లు.. ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం కావాలనుకుంటున్నారా లేదా అన్నది టిక్ చేయాలి. లేదా అమరవీరుల కుటుంబానికి చెందినవాళ్లయితే.. పేరు, అమరులైన సంవత్సరం, ఎఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికేట్ నెంబర్ వేయాలి. ఒకవేళ ఉద్యమకారులైతే.. సంబంధిత ఎఫ్ఐఆర్ నెంబర్, లేదా జైలుకు వెళ్లిన వివరాలు పొందుపర్చాల్సి ఉంటుంది.

5) గృహ జ్యోతి పథకం కోసం.. నెలలో ఎంత విద్యుత్ వినియోగిస్తారన్నది యూనిట్లలో పేర్కొనాల్సి ఉంటుంది. దానితో పాటు విద్యుత్ మీటర్ కనెక్షన్ సంఖ్యను కూడా నమోదు చేయాలి.

6) చేయూత పథకం పొందాలనుకునేవారు.. దివ్యాంగులైతే అందుకు సంబంధించిన బాక్సులో టిక్ పెట్టాలి లేదా.. వాళ్లు వృద్ధులా, వితంతువుల, బీడీ కార్మికులా, చేనేత కార్మికులా అన్నది వాళ్లకు సంబంధించిన బాక్సులో టిక్ పెట్టాల్సి ఉంటుంది. అన్ని అయ్యాక కింద.. దరఖాస్తు దారుని పేరు, సంతకం, తేదీ వేయాలి. ఈ దరఖాస్తుకు ఆధార్ కార్డు జిరాక్స్‌తో పాటు, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్‌ను కూడా జతపర్చాల్సి ఉంటుంది. ఇలా నింపిన దరఖాస్తును గ్రామసభలో అధికారికి అందించి.. వాళ్లు అడిగిన వివరాలు చెప్తే.. వాళ్లు చెక్ చేసి దరఖాస్తు దారు ఏఏ పథకానికి అర్హులన్నది నిర్ణయిస్తారు. అలా.. దరఖాస్తు చివర్లో ఉన్న రశీదులో నమోదు చేసి.. సంతకం చేసి, ప్రభుత్వ ముద్ర వేసి ఇస్తారు. అయితే గమనించవలసిన ముఖ్య విషయం ఏమిటంటే.. టిక్ మార్కులు ఒకటి రెండు సార్లు కొట్టడం అలాంటి పనులు చేయకూడదని, కన్ఫ్యూజ్ అయ్యే విధంగా ఒకసారి టిక్ మార్క్ వేసి, ఆతరువాత దానిని కొట్టివేసి మరొకటి వేయడం కరెక్ట్ కాదని సూచించారు. దీనిని గమనించాలని ప్రజలకు సూచించారు.

# చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి ని కలిసిన సర్పన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు





- పొలాలకు ట్రాక్టర్లు వెళ్లకుండా ఇబ్బందిగా మారిన గోధుమగుడ రైల్వే వంతెనకు వేసిన గ్రిల్స్ ను తొలగించాలని వినతి.
- చుట్టుముటు గ్రామాలకు వెళ్లాలన్న ఇబ్బందిగా మారిన రైల్వే వంతెన గ్రిల్స్.

**డిసెంబర్-27(అక్షరం న్యూస్):** గోధుమ గూడ రైల్వే వంతెనకు గత 20 సంవత్సరాలుగా లేని గ్రిల్స్ ను రెండు నెలల క్రితం వేయడంతో సర్పన్ పల్లి, ద్యాచారం,అంతారం తో పాటు గోధుమ గుడా రైతులకు పొలాలకు వెళ్లాలంటే ట్రాక్టర్లు వెళ్ళలేక పోతున్నాయని, అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా వెళ్లకుండా ఉందని ఎంపీ రంజిత్ రెడ్డి వద్ద వేదన వ్యక్తం చేసిన సర్పన్ పల్లి గ్రామస్తులు

వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని గోధుమగుడా వద్ద ఉన్న రైల్వే వంతెన వద్ద భారీ వాహనాలు వెళ్లకుండా అక్కడ గ్రిల్స్ వేయడం జరిగింది దాంతో గ్రామస్తులు గ్రామంలోకి ట్రాక్టర్లు పలు వాహనాలు వెళ్లాలంటే చుట్టూ తిరగవలసి వస్తుందని ముఖ్యంగా గ్రామంలో ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు కనీసం అంబులెన్స్ కూడా ఆ దారికుండ రాకుండా ఆ గ్రిల్స్ ఉన్నాయని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి గిల్స్ తొలగించే విధంగా చూడాలంటూ చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో సర్పన్ పల్లి సర్పంచ్ భర్త ఫక్రుద్దీన్ ఖాన్, బిఆర్ఎస్ యువజన నాయకులు సబెర్ తదితరులు కలిసి కోరడం జరిగింది. దానికి ఎంపీ రంజిత్ రెడ్డి సానుకూలంగా స్పందించి రైల్వే అధికారులతో మాట్లాడి సమస్యను తీర్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సర్పన్ పల్లి కాకుండా అటు ద్యాచారం అంతారం గ్రామాలకు వెళ్లాలన్న ఇబ్బందులు తప్పవని గోధుమ కూడా రైతుల పొలాలు కూడా ఎక్కువ ఆ బ్రిడ్జి దాటిన తర్వాతే ఉన్నాయని వారు ఎంపీకి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పన్ పల్లి బిఆర్ఎస్ నాయకులు ఫక్రుద్దీన్ ఖాన్ , మహమ్మద్ సాబెర్, అజీమ్, షఫీ ఖాన్ పాల్గొన్నారు.

# నేటి నుండి "ప్రజా పాలన"..

- గ్రామసభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ
- తహసీల్దార్లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో బృందాల ఏర్పాటు
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/డిసెంబర్ 27 (అక్షరం న్యూస్):** ఆరు గ్యారెంటీల పథకాల అమలుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి జనవరి 6 వరకు గ్రామాల్లో సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నారు. వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేసి, స్వీకరించిన దరఖాస్తులను ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. ఇందుకు తహసీల్దార్,ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించగా, పర్యవేక్షకులుగా జిల్లా స్థాయి అధికారులను ప్రభుత్వం నియమించింది. ప్రతి టీంలోనూ రెవెన్యూ, వ్యవసాయ, విద్య, వైద్య, విద్యుత్తు, పౌరసరఫరాల శాఖల అధికారులు ఉంటారు. దరఖాస్తుల స్వీకరణ అనంతరం దశల వారీగా ఆరు గ్యారెంటీల అమలుకు అర్హులను ఎంపిక చేయనున్నారు. అయితే ఆరు గ్యారెంటీల అర్హుల ఎంపికపై ప్రజల్లో పలు అనుమానాలు నెలకొన్నాయి. ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలను విడుదల చేయలేదు. తెల్లరేషన్ కార్డులేనివారు, రైతులు కూడా బ్యాంకు రుణాల కోసం ఐటీ చెల్లిస్తున్న దృష్ట్యా ఆరు గ్యారెంటీలు అందవేమోనని ఆందోళన చెందుతున్నారు.

నేడు భీమదేవరపల్లి మండలంలోని బొల్లోనిపల్లి, రాంనగర్, గొల్లపల్లి, చంటయ్యపల్లి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నారు. మొదటి రెండు రోజులు చిన్న గ్రామపంచాయతీల్లో ఆ తర్వాత పెద్ద గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలో 22 గ్రామపంచాయతీలుంటే రెండు బృందాలను ఏర్పాటు చేశారు . ప్రభుత్వ సందేశాన్ని చదివి వినిపించిన తర్వాత గ్రామ సభను ప్రారంభించి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ ప్రక్రియను చేపట్టనున్నారు. దరఖాస్తుల స్వీకరణ కోసం వంద కుటుంబాలకు ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇలా స్వీకరించిన దరఖాస్తులను ఏ రోజుకారోజు ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నారు. భీమదేవరపల్లి మండలంలో 22 గ్రామపంచాయతీలు, 208 వార్డులుండగా.. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణ కోసం ప్రభుత్వం ప్రతి పంచాయతీకి రూ.10 వేల చొప్పున నిధులను కేటాయించింది.



**ప్రత్యేకంగా దరఖాస్తుల రూపకల్పన**

ప్రజల నుంచి స్వీకరించే దరఖాస్తు ఫారాలను సైతం ప్రభుత్వమే ఉచితంగా అందజేయనున్నది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం దరఖాస్తులకు రూపకల్పన చేసినట్లు అధికారులు చెబుతున్నారు. దరఖాస్తుదారులు ఆధార్‌కార్డు, తెల్లరేషన్ కార్డు జిరాక్స్‌లను జత చేయాల్సి ఉంటుంది. రేషన్ కార్డు లేకుంటే దరఖాస్తులో లేదని రాయాల్సి ఉంటుంది. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. ప్రస్తుతానికి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ గృహాలు, చేయూత పథకాలకు దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ ఆఫీసులో సాధారణ కౌన్సిల్ సమావేశం






- ముఖ్యఅతిథి చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ జి.వివేక్

**మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,డిసెంబరు27,(అక్షరం న్యూస్):** మంచిర్యాల జిల్లా కేంద్రంలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ ఆఫీసులో పట్టణ చైర్ పర్సన్ జంగం కళ అధ్యక్షతన బుధవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు.ఆ సమావేశానికి చెన్నూరు అసెంబ్లీ శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఆ సమావేశంలో (9) అంశాలతో కూడిన ఎజెండాను మేనేజర్ ఆరోజు నిర్వహించిన సమావేశంలో కౌన్సిల్ సభ్యులందరికి చదివి వివరించారు.అలాగే స్థానిక మున్సిపాలిటీ చైర్ పర్సన్(2)అంశంలను టేబుల్ ఎజెండాగా ప్రతిపాదించారు. ఆ(11)అంశములను కౌన్సిల్ సభ్యులందరూ కూడా ఏకగ్రీవంగా ఆమోదించారు.ఆ సందర్భంగా రామకృష్ణాపూర్ పట్టణంలో చేపడుతున్నా వివిధ అభివృద్ధి పనులు,పెండింగ్ పనులు,మిషన్ భగీరథ పనులు,జీవో 76పట్టాలు మొదలగు అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.ఆ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ నియోజక వర్గం శాసనసభ్యులు జి.వివేక్ వెంకట స్వామి, పట్టణ మున్సిపాలిటీ చైర్ పర్సన్ జంగం కళ,కమిషనర్ జి. వెంకటనారాయణ,వైస్ చైర్మన్ ఎర్రం విద్యా సాగర్ రెడ్డి,కౌన్సిల్ సభ్యులు,కో-ఆప్షన్ సభ్యులు మేనేజర్ కె.నాగరాజు,రెవెన్యూ అధికారి పి.కృష్ణ ప్రసాద్,అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.అచ్యుత్,టిపిఎస్ బి.రాజ్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సి.హెచ్.ప్రదీప్ కుమార్,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో 95 శాతం పోలింగ్ నమోదు





- ఓటు హక్కు వినియోగించుకున్న 37, 501 మంది సింగరేణి కార్మికులు ఉద్యోగులు.
- ఉత్కంఠ భరితంగా సాగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు.
- ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు.

**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/డిసెంబర్ 27/అక్షరం న్యూస్:** సింగరేణి సంస్థ లో గుర్తింపు సంఘం ఎన్నికలు బుధవారం రసవత్తరంగా జరిగాయి.ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు రామగుండం రీజియన్ 1 2 3 డివిజన్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో కార్మికులు రహస్య బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు ఏఐటీయూసీ,ఐ ఎన్ టి యు సి, సిఐటియు, హెచ్ఎంఎస్,బి ఎం ఎస్,విప్లవ కార్మిక సంఘాలు ఆయా గనులు డిపార్ట్మెంట్లలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల సమీపంలో తమ యూనియన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కార్మికులను ప్రాధేయపడుతూ ప్రచారం నిర్వహించారు.జాతీయ కార్మిక సంఘాల నేతలు కొందరు మంగళవారం రాత్రి నుంచే మద్యం బిరియాని పంపకాలు చేసినట్టు కార్మికులు తెలిపారు.మంగళవారం సాయంత్రం ఎన్నికల సిబ్బంది పోలీస్ సిబ్బంది పోలింగ్ సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లతో సామాగ్రితో చేరుకున్నారు.బుధవారం ఉత్కంఠ భరితంగా జరిగిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల సందర్భంగా ఎలాంటి ఆలోచనయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా జరిగాయి.గనులపై, డిపార్ట్మెంట్లపై పోలీసులు గస్తీ తిరుగుతూ పెట్రోలింగ్ నిర్వహించారు.కేంద్ర కార్మిక శాఖ వారి ఆధ్వర్యం లో రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఈ ఎన్నికలు జరిగాయి. మొత్తం సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల్లో 39,773 మంది ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.సింగరేణిలో మొట్టమెదటి సారిగా 09.09.1998న, చివరగా 05.10.2017న గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఇప్పుడు ఏడో దఫా జరుగుతున్న గుర్తింపు ఎన్నికల ప్రక్రియలో మొత్తం 13 యూనియన్లు ఎన్నికల్లో పోటీ పడ్డాయి.ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. కేంద్ర కార్మిక శాఖ గుర్తించిన విధంగా కంపెనీలోని 11 ఏరియాలలో 84 పోలింగు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది.

సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో

01.కార్పొరేట్ ఏరియా సింగరేణి భవన్, హైదరాబాద్04 పోలింగ్ కేంద్రాలు

01 పోలింగ్ కేంద్ర%శీ

%02.కొత్తగూడెం (రుద్రంపూర్) ఏరియా06 పోలింగ్ కేంద్రాలు.

03.ఇల్లందు ఏరియా 03 పోలింగ్ కేంద్రాలు

04.మణుగూరు ఏరియ 07 పోలింగ్ కేంద్రాలు

05.రామగుండం ఏరియా -1.11 పోలింగ్ కేంద్రాలు

06.రామగుండం ఏరియా-2. 06 పోలింగ్ కేంద్రాలు

07.రామగుండం ఏరియా%--3

%(అడ్రియాల కలుపుకుని)06 పోలింగ్ కేంద్రాలు

08.భూపాలపల్లి ఏరియా09 పోలింగ్ కేంద్రాలు

09.బెల్లంపల్లి ఏరియా05 పోలింగ్ కేంద్రాలు

10.మందమర్రి ఏరియా11 పోలింగ్ కేంద్రాలు

11.శ్రీరాంపూర్ మొత్తం 84 పోలింగ్ కేంద్రాలలో బుధవారం జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికలలో ఆర్ జి వన్ ఏరియాలో 93.17 శాతం పోలయ్యాయి మొత్తం ఓటర్లు 5384 మంది పోలైన ఓట్లు 5044, ఆర్ జి టు 94.74% పోల్ కాగా మొత్తం ఓటర్లు మూడువేల 556 పోలైన ఓట్లు 3,369.



ఆర్ జి 3 93 శాతం పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 3884 కాగా పోలైన ఓట్లు 3612.

భూపాలపల్లి డివిజన్ 94.13% పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 996 కాగా 959 ఓట్లు పోలయ్యాయి.

మందమర్రి డివిజన్ 93.40 శాతం ఓట్లు పోలు కాగా మొత్తం ఓటర్లు 4,835 పోలైన ఓట్లు 4515.

శ్రీరాంపూర్ డివిజన్ 93% ఓట్లు పోలింగ్ నమోదు కాగా మొత్తం 9127 ఓటర్లు కాగా పోలైన ఓట్లు 8491.

కొత్తగూడెంలో 94.88 శాతం ఓట్లు పోలింగ్ కాగా మొత్తం ఓటర్లు 2326 కాగా 2207 ఓట్లు పోలయ్యాయి.

ఇల్లందు ఏరియాలో 98.37 శాతం ఓట్లు పోలు కాగా మొత్తం ఓటర్ల సంఖ్య 614 పోలైన ఓట్లు604.

మణుగూరు ఏరియాలో 97.06% ఓట్లు పోలుకాక మొత్తం ఓటర్ల సంఖ్య 2450 కాగా పోలింగ్ అయిన ఓట్లు 2378 ఓట్లు పోలయ్యాయి.

సి ఓ ఆర్ పి ఏరియాలో 96.47% ఓట్లు పోల్ కాగా మొత్తం ఓటర్ల సంఖ్య 1 191 కాగా పోలైన ఓట్లు 1149.

మొత్తం 11 డివిజన్లలో సింగరేణి వ్యాప్తంగా 95% పోలింగ్ శాతం నమోదు చేసింది.మొత్తం ఓటర్ల సంఖ్య 39వేల ఎనిమిది వందల ఐదు కాగా 37 వేల 501 ఓట్లు పోలింగ్ అయ్యాయి.

ఏరియాల వారిగా ఎక్కడి పోలింగ్ కేంద్రాల్లో అక్కడ ఓట్ల లెక్కింపు సాయంత్రం ఏడు గంటల నుండి ప్రారంభమైంది రాత్రి 11 లేదా 12 గంటల వరకు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏ కార్మిక సంఘం విజయ సాధించిందో ఫలితాలు వెలువడనున్నాయి. రామగుండం రీజియన్ లోని మూడు డివిజన్లో ఏఐటి యుసి ఐఎన్టీయూసీ మిగతా కార్మిక సంఘాలు తాము గెలిచామంటే తాము గెలిచామంటూ సర్వేల ఫలితాలను ముందే వెల్లడించుకుంటూ కార్మిక వర్గంలో చర్చకు దారి తీస్తున్నాయి.ఏ కార్మికుని కదిలించిన గుర్తింపు సంఘం గా ఐ ఎన్ టి యు సి,ఏ ఐ టి యు సి ఏ సంఘం గెలుస్తుందో అనే చర్చ కార్మిక వర్గంలో మొదలైంది.





## జాతీయస్థాయి(ఢిల్లీ)లో తెలుగు సాంప్రదాయ జానపద కళాఉత్సవంలో పాల్గొననున్న మోడల్ స్కూల్ విద్యార్థి ఊర శివ






**కొడకండ్ల,డిసెంబర్27(అక్షరం న్యూస్):** జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని నర్సింగాపురం గ్రామానికి చెందిన ఊర శివ వయస్సు 17,తండ్రి సంపత్ ప్రస్తుతం మోడల్ స్కూల్/కళాశాలలో సీఈసి ద్వితీయ సంవత్సరం చదువుతూ తన తాత ఐలమల్లు నుండి వంశ పారంపర్యంగా వస్తున్న మందహెచ్చుల కథను తనదైన శైలిలో ముందుకు తీసుకు పోతున్నాడు. నవంబర్09న కొడకండ్ల జెడ్పిహెచ్ఎస్ కొడకండ్ల లో జరిగిన కళాఉత్సవంలో ప్రథమ బహుమతి పొంది జిల్లా స్థాయికి ఎంపికై కలక్టరేట్లో నవంబర్14న జరిగిన కళాఉత్సవంలో కూడా ప్రథమ బహుమతి అందుకున్నాడు.ఈ విధంగా జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన శివ హైదరాబాద్ లోని మాదాపూర్ సాంస్కృతిక వనరుల శిక్షణా కేంద్రంలో నవంబర్16న జరిగిన రాష్ట్ర స్థాయి కళాఉత్సవంలో ప్రథమ బహుమతి పొంది 06 జనవరి2024న జాతీయ స్థాయి ఢిల్లీలోని బాల్ భవన్ లో జరుగబోవు కళాఉత్సవంలో పాల్గొన బోతున్నాడు.ఈ విధంగా ఎక్కడ కళాఉత్సవం జరిగిన ప్రథమ బహుమతి అందుకుంటున్న శివ ఇటు చదువులో,అటు సాంస్కృతిక కార్యక్రమాలలో తన ప్రతిభను చాటుతున్నాడు.ఈ విధంగా అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తున్న ఊర శివను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జి.సునిత,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తోటి మిత్రులు, మండల,గ్రామ ప్రజలు అభినందించారు. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని దానికి తన బహుమతులే నిదర్శనమని,అందరి సహాయ సహకారాలతో నాకు జాతీయ స్థాయిలో కూడా ప్రథమ బహుమతి వచ్చే విధంగా అందరూ ఆశీర్వదించాలని కోరాడు.

## మహాదేవ స్వామి ఆలయానికి చేరుకున్న శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి,/( అక్షరం న్యూస్ ) డిసెంబరు 27:** అయోధ్య రాముడి ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయానికి బుధవారం చేరుకున్నాయి. అయోధ్యలో 516 మంది స్వామిజీల పర్యవేక్షణలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీరామ జన్మభూమి పూజిత అక్షింతలను విశ్వ హిందూ పరిషత్ వారి చేతుల మీదుగా శ్రీమహాదేవ స్వామి ఆలయ చైర్మన్ కూరెల్లి పెద్దఉపేందర్ అందుకున్నారు. జనవరి 1 నుంచి 15 రోజుల లోపు మండలంలోని అన్ని గ్రామాలలోని భక్తులకు అక్షింతలు పంపిణీ చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన భజనమండలి సభ్యులతో పాటు ఆర్ఎస్ఎస్ కార్య వాహ పడకంటి రవిందర్, అక్షింతల సంయోజక్ అలేటి సురేందర్రెడ్డి,మంతెన ఉప్పలయ్య, మంద వెంకటేష్, వల్లాల ఉపేందర్, కూరెల్లి వేదకుమార్,పోషనాదం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హునికి అభయహస్తం అందే విధంగా దృష్టి పెట్టాలి: ఎమ్మెల్యే కాంతరావు

**మద్నూర్ /డిసెంబర్ 27(అక్షరం న్యూస్ -కామారెడ్డి ):** జుక్కల్ నియోజక వర్గం జుక్కల్ నియోజక వర్గం సన్నాహక సమావేశం మద్నూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనం లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి నియోజక వర్గం ఆయా శాఖల అధికారులు, ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు పాల్గొన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే కాంత రావు అధికారులకు అభయహస్తం రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్నటువంటి 6 గ్యారంటీలను ప్రతి పేద అర్హులైన వారికి లబ్ధిచేకూర్చాలని కోరారు. రేపటి నుండి అభయహస్తం దరఖాస్తులు స్వీకరించి గ్రామ స్థాయిలాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. డిసెంబర్ 28నుండి జనవరి 09 వరకు దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. దరఖాస్తులతో పాటు వారికి జమా పార్చావలసిన జిరాక్స్ పత్రాలను ప్రజలకు తెలిసే విధంగా అవగానా కల్పించి దరఖాస్తు చేసుకోవడానికి సౌలభ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో నియోజక వర్గం స్థాయి అధికారులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609